teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 284 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 23 ఫిబ్రవరి 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ఓయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

**కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ వెల్లడి**

హైదరాబాద్, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీఈడీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్, బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలతో పాటు బీపీఈడీ వన్ టైం చాన్స్ పరీక్షలను వచ్చే నెల ఆరవ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని

మిగతా 2 లో

## సీఎంలకు వత్తాసు పలికే టీచర్లే ఎమ్మెల్సీలయ్యారు

**పాత పీఆర్సీ దిక్కులేదు.. రిటైర్మెంట్ బెన్ఫిట్ రెండేళ్ళకా..?**

**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వాఖ్యలు**



హైదరాబాద్, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): సీఎంలకు అనుకూలంగా మాట్లాడే టీచర్లు ఎమ్మెల్సీలు అయ్యారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో పాత పీఆర్సీ దిక్కులేదని చెప్పారు. ఉద్యోగి రిటైర్మెంట్ అయ్యాక రెండు మూడు ఏళ్లు గడిచిన బెనిఫిట్స్ ఇవ్వడం లేదని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాలా తీసిందన్నారు. దానికి

మిగతా 2 లో



## ఉద్యోగ నోటిఫికేషన్ విడుదలకు సిద్ధమవుతున్న సర్కార్

**మహిళా శిశు సంక్షేమ శాఖలో ఖాళీల భర్తీకి గ్రీన్ సిగ్నల్**

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం మరో భారీ ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు సిద్ధం అవుతోంది. మహిళా శిశు సంక్షేమ శాఖలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు సంబంధించిన ఫైల్ పై మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క




# బర్డ్ ఫ్లూ కలకలం

## రాష్ట్రంలో తొలి బర్డ్ ఫ్లూ కేసు నమోదు

**యాదాద్రి జిల్లాలో నిర్ధారణ అయినట్లు జిల్లా పశు వైద్య అధికారి వెల్లడి**



తెలంగాణలో తొలి బర్డ్ ఫ్లూ కేసు నమోదైంది. యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం నేలపట్లలో బర్డ్ ఫ్లూ వ్యాధి నిర్ధారణ అయినట్లు జిల్లా పశు వైద్యాధికారి జానయ్య వెల్లడించారు.

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): వారం రోజుల క్రితం స్థానిక కోళ్ల ఫామ్ లలో వెయ్యి కోళ్లు మృతి చెందాయని, వాటి నమునాలను ల్యాబ్కు పంపగా బర్డ్ ఫ్లూ నిర్ధారణ అయినట్లు పేర్కొన్నారు. అయితే ప్రజలు దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. బర్డ్ ఫ్లూ నమోదైన నేలపట్ల ప్రాంతం పరిధిలో పది కిలోమీటర్ల వరకు

మిగతా 2 లో


02

**ప్రధాని ప్రిన్సిపల్ సెక్రటరీ-2 గా ఆర్‌బీఐ మాజీ గవర్నర్**

నియమితులైన శక్తికాంత దాస్
ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారి


02

**వేసవిలో తాగునీటి సరఫరాకు ముందస్తు చర్యలు తీసుకోవాలి**

అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క


02

**బిఎస్ఎన్ఎల్ అభివృద్ధికి ఉద్యోగులు కృషి చేయాలి**

లాభాల బాట కార్యాచరణ అవసరం
ఎంపీ రఘునందన్‌రావు వాఖ్యలు

## పోలీసుశాఖ అవసరాలు తీర్చే బాధ్యత తీసుకుంటాం

**ప్రతి పౌరుడు సురక్షిత జీవనానికి భరోసాతో ఉండాలి**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వెల్లడి**



హైదరాబాద్, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ప్రతి పౌరుడు సురక్షితంగా జీవిస్తున్నారు అన్న భరోసాతో ఉండాలి, ఆ మేరకు పోలీసు శాఖ అవసరాలు తీర్చే బాధ్యత మేము తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం సచివాలయంలో హెూంశాఖ ప్రీ బడ్జెట్ సమావేశాల్లో

మిగతా 2 లో



## ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంపై మంత్రుల ఆరా

**హెలికాప్టర్ ద్వారా ఘటనకు చేరుకున్న మంత్రులు**

**అధికారులను అడిగి తెలుసుకున్న పరిస్థితి వివరాలు**

నల్గొండ, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం జరిగిన ప్రాంతానికి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణరావు వెల్లారు. హెలికాప్టర్ ద్వారా అక్కడకు చేరుకున్న మంత్రులు అధికారులను పరిస్థితి గురించి అడిగి

మిగతా 2 లో


02

**నేడు గురుకుల ఎంట్రెన్స్ టెస్ట్**

ట్విట్టర్ వేదికగా విద్యార్థులకు మంత్రి పొన్నం శుభాకాంక్షలు

## 43 శైవ క్షేత్రాలకు 3 వేల ప్రత్యేక బస్సులు

**శివరాత్రి నేపథ్యంలో టీజీఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక సర్వీసులు**

**ఈ నెల 24 నుంచి 28వ తేది వరకు ఈ ప్రత్యేక బస్సులు**



02


02

**నేడు ప్రారంభంకానున్న ప్రధాని మోదీ మూడు రోజుల పర్యటన**

ఈ నెల 23 నుంచి 25 వరకూ సాగనున్న పర్యటన

## ప్రధాని తపస్సు చేసినా.. రాహుల్ గాంధీ యాత్రలు కెసిఆర్ అభివృద్ధిని సాధించలేరు

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వాఖ్యలు**

హైదరాబాద్, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): దేశ ప్రధాని నరేంద్ర మోదీ తలకిందులుగా తపస్సు చేసినా రాహుల్ గాంధీ మరో వంద జోడోయాత్రలు చేసినా కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో గత పదేండ్లలో జరిగిన అభివృద్ధిని సాధించలేరు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. గత పదేళ్లు కేసీఆర్ మొక్కవోని పట్టుదలతో తెలంగాణలో అభివృద్ధి యజ్ఞం చేశారు. అని కాంగ్రెస్



మిగతా 2 లో

# జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి

**ఈనెల 24 జరిగే కలెక్టరేట్ల ముట్టడి విజయవంతం చేయాలి**

**టిడబ్ల్యూజెఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు పిట్టల మధుసూదన్**



ములుగు, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): జర్నలిస్టుల సమస్యల పరిష్కారాల కోసం పోరాటాలకు సిద్ధం కావాలనీ, ఈనెల 24 జరిగే కలెక్టరేట్ల ముట్టడి విజయవంతం చేయాలనీ టిడబ్ల్యూ జె ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు పిట్టల మధుసూదన్ పిలుపునిచారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చోరువ చూపాలని అన్నారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలో పిట్టల మధుసూదన్ మాట్లాడుతూ ఏళ్ళ తరబడి ప్రభుత్వానికి ప్రజా సమస్యల పరిష్కారానికి వారధిగా పాత్రికేయులు పనిచేస్తూ దారిద్ర రేఖకు దిగువన కుటుంబాలను వెల్లదీస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలోనూ, ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలోనూ జర్నలిస్టులదే కీలక పాత్ర అని అన్నారు. ఈ విధంగా ప్రజాసేవలో ఎందరో పాత్రికేయులు సంవత్సరాల తరబడి సేవలు అందిస్తూ ఆర్థిక ఇబ్బందులతో సతమౌతమవుతున్నారని అన్నారు. సామాజికంగా నేడు రాజకీయ పార్టీలు, గుత్తేదారులు, చాలా ఇస్తున్న ఆధిపత్యంలో ఎందరో వర్కింగ్ జర్నలిస్టులు మృతి చెందిన సంఘటనలు కూడా ఉన్నాయని అన్నారు. వయసు పైబడి అనారోగ్య సమస్యలతో సతమతమవుతూ కాలం వెల్లదీస్తున్నారని అన్నారు. కుటుంబ సభ్యులకు కూడ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని పరిష్కారం కోసం ప్రభుత్వాల సాయం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. కొన్ని సందర్భాల్లో జర్నలిస్టులకు వ్యవస్థలో రక్షణ కరువైందని అన్నారు. హెల్త్ కార్డులు అక్కడేషన్ కార్డులు వెంటనే అందించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు ఇండ్ల స్థలాలు కేటాయించాలని, రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని వర్తింపజేయాలని, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులకు నివారణ కమిటీలను ఏర్పాటు చేయాలని, ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని, మహిళా జర్నలిస్టులకు రాత్రిపూట ప్రత్యేక రవాణా సదుపాయాలు కల్పించాలని, ఇంకా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు ఈ నెల 24న జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి పాత్రికేయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# ఆయిల్ ఫామ్ ఉమ్మడి జిల్లా నెంబర్ గా నిలిచేలా రైతులు సాగు చేయాలి

**రైతులను రాజుని చేయడమే లక్ష్యం**

**ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులకు భూమి పూజ**

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి**

**వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

**దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**



దేవరకద్ర ప్రతినిధి,ఫిబ్రవరి22(తీన్మార్ న్యూస్)
రైతులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ లను వినియోగించుకొని,ఆయిల్ ఫామ్ సాగులో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నెంబర్ గా నిలిచేలా రైతులు ఆయిల్ ఫామ్ తోటలను ఎక్కువ మొత్తంలో సాగు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.వనపర్తి జిల్లా కొత్తకోట మండలం సంకిరెడ్డిపల్లి గ్రామంలో ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులకు మరియు 500 మెట్రిక్ టన్నుల గోడౌన్ నిర్మాణానికి మరియు కొత్తకోట మండల నూతన సింగిల్ విండో భవన నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి తో కలిసి పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి,వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ తదితర నాయకులు మరియు అధికారులు.అనంతరం రైతులతో నిర్వహించిన సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే మాట్లాడుతూ... పామాయిల్ ఫ్యాక్టరీ పనులు ప్రారంభించడానికి విచ్చేసిన మంత్రి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.గత ప్రభుత్వం రైతులను అన్ని రకాలుగా వంచిందని పేర్కొన్నారు.రైతులను రాజుని చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.రైతులకు ఇచ్చిన మాట మేరకు 21 వేల కోట్ల రూపాయలతో 25 లక్షల మంది రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన చరిత్ర దేశంలో తెలంగాణకు మాత్రమే ఉందని అన్నారు. రాజకీయాలకతీతంగా అర్హత కలిగిన ప్రతి రైతు ఖాతాలో ఒకేసారి రైతు రుణమాఫీ డబ్బులు జమ చేశామన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న గత బిఆర్ఎస్ లక్ష రూపాయల రుణమాఫీ చేయలేదని,పంట బీమాను పూర్తిగా నిలిపివేసిందని, పనిముట్లపై సబ్సిడీలు ఎత్తివేసిందని అన్నారు.రైతులను ఆదుకోవాలన్న లక్ష్యంతో పంట భీమా పథకాన్ని తీసుకువచ్చి, రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వమే పూర్తిగా ప్రీమియం చెల్లించి, పంట బీమా పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పునరుద్ధరించిందని, పనిముట్లపై సబ్సిడీలు,వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ ను ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అండగా ఉందని తెలిపారు.గత ప్రభుత్వం కొండలకు,గుట్టలకు రైతుబంధు ఇచ్చి వేలకోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని, వాటిని గుర్తించడానికి సమయం పట్టడం వల్ల రైతు భరోసా ఆలస్యమైందని,వారం,పది రోజుల్లో రైతులకు రైతు భరోసా వారి అకౌంట్లో పడుతుందని తెలియజేశారు.నూతనంగా నిర్మితమవుతున్న పామాయిల్ ఫ్యాక్టరీలో సంకిరెడ్డిపల్లి మరియు సంకిరెడ్డిపల్లి తాండ ప్రజలకు ఉద్యోగాలు ఇవ్వాలని యాజమాన్యాన్ని కోరిన ఎమ్మెల్యే జియంఆర్. అదేవిధంగా నియోజకవర్గం కు సంబంధించి.... అడ్డాకుల,మూసాపేట్ భూత్పూర్ మండలాలకు కలిపి కొత్త మార్కెట్ యార్డ్ ను నెలకొల్పాలని,7 సింగిల్ విండోలకు కార్యాలయాలు ఏర్పాటు చేయాలని, పేరూరు చౌదర్పల్లి లో రైతు వేదికలను ఏర్పాటు చేయాలని,అగ్రికల్చర్ ఆఫీసులకు భవనాలను మరియు గోడౌన్ లను మంజూరు చేయాలని, మదనపురం మార్కెట్ యార్డు లో స్థలం లో 1000 మెట్రిక్ టన్నుల గోడౌన్ ను మంజూరు చేయాలని అదేవిధంగా నియోజకవర్గం లో 10000 వేల మెట్రిక్ టన్నుల గోడౌన్ ను ఏర్పాటు చేయాలని మంత్రి ని ఎమ్మెల్యే జిఎంఆర్ కోరారు.ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. నూనె గింజలు ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ రాష్ట్రం ఎదగాలని అకాంక్షించారు.రైతులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ లను వినియోగించుకొని ఆయిల్ ఫామ్ సాగులో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నెంబర్ గా నిలిచేలా రైతులు ఆయిల్ ఫామ్ తోటలను ఎక్కువ మొత్తంలో సాగు చేయాలని సూచించారు.వ్యవసాయదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా నిలబడుతుందని అన్నారు. పాలమూరు బిడ్డ రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం ఇక్కడి ప్రజలు చేసుకున్న అదృష్టమని,సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం రేయింబవళ్లు కష్టపడుతున్నారని చెప్పారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయం సాగునీటి రంగాలని బలోపేతం చేసేందుకు పేద,బడుగు,బలహీన, కర్షక వర్గాల ప్రజలను అభ్యున్నతి చేసేందుకు ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు పరితపిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు రైతులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# మృతున్ని కుటుంబాన్నికి 5000 రూపాయల ఆర్థిక సాయం

**భారాస పార్టీ అండగా నిలిచి ఉంటాం**

**జిల్లా భారాస పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ రావు**



**మృతున్నీ కుటుంబాన్ని పరామర్శించిన పోరిక గోవింద్ నాయక్**

వెంకటాపూర్, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): శనివారం వెంకటాపూర్ మండలం ఈ రోజున వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామానికి చెందిన పార్టీ నాయకులు నేత రాజశేఖర్ తండ్రి నేత కొమురయ్య గత 10 రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా జిల్లా పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ బాబు గారి ఆదేశానుసారం నేత రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించి కొమురయ్య చిత్రా పట్టానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు అందించిన 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబాన్నికి పోరిక గోవింద్ నాయక్, ఇతర నాయకులతో అందజేశారు.అలాగే రాజశేఖర్ కుటుంబానికి భారత రాష్ట్ర సమితి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోరిక గోవింద్ నాయక్ తో పాటు గ్రామ పార్టీ అధ్యక్షులు దాసరి రమేష్,మండల రణధీర్ రెడ్డి, జనగాం రవీందర్, అంబటి నర్సయ్య, గంపా మధు, కుడుముల ప్రశాంత్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

**50కేజీల బియ్యం అందజేసిన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి**



తడ్వాయి, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): తడ్వాయి మండలంలోని కొడిశేల గ్రామానికి చెందిన పిడబోయిన లక్ష్మయ్య ఇటీవల మృతి చెందగా వారి కుమారులైన సతీష్, వెంకన్న,వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి స్థానిక నాయకులతో కలిసి వెళ్లి పరామర్శించి వారికి 50 కేజీల బియ్యాన్ని అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దండగుల మల్లయ్య, మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాయం నరసింహారావు యాప నారాయణ, చేల లక్ష్మి, మంకిడి లక్ష్మి, పిడబోయిన సుగుణ, నాలి కాంతారావు, ఇర్ప.విజయ, నాలి రమేష్, చింత సమ్మక్క, పాయం నర్సింగారావు, ఊరికే రమేష్, చెన్నూరి వెంకన్న, పాయం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 45 ప్రభుత్వ పాఠశాలల్లో, రెసిడెన్షియల్ పాఠశాలల్లో స్ఫూర్తి కార్యక్రమం నిర్వహణ





వరంగల్ జిల్లా, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆలోచనల మేరకు వినూత్నంగా రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా వరంగల్ జిల్లాలో ఫిబ్రవరి 8వ తేదీన స్ఫూర్తి కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టడం జరిగింది. ప్రతి శనివారం ఒక మండలంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి దశలవారీగా జిల్లాలోని 11 మండలాల్లో పూర్తి చేస్తున్నారు. ఫిబ్రవరి 8వ తేదీన వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని 14 ప్రభుత్వ వసతి గృహాల్లో పూర్తి స్థాయి లో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఫిబ్రవరి 15 వ తేదీన రాయపర్తి మండలంలోని 15 ప్రభుత్వ పాఠశాలలు వసతి గృహాలలో 6 నుండి 12 వరకు చదివే పిల్లల కోసం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ సత్య శారద శనివారం వరంగల్ పట్టణంలోని నరేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్ఫూర్తి కార్యక్రమంలో పాల్గొనగా, వరంగల్, ఖిలా వరంగల్ మండలాలలోని 45 ప్రభుత్వ పాఠశాలలు, వివిధ సంక్షేమ శాఖల వసతి గృహాలలో జిల్లా అధికారుల సమక్షంలో స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. యునెస్కో, యూనిసెఫ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ బాల బాలికల జీవన నైపుణ్యాలను అభివృద్ధికి రూపొందించిన అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ స్ఫూర్తి కార్యక్రమాన్ని రూపొందించి విద్యార్థులకు వివరించడం జరుగుతోంది. విద్యార్థులు ఒత్తిడిని జయించి సామర్థ్యాలు పెంపొందించుకునేందుకు వినూత్నంగా రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా వరంగల్ జిల్లాలో ఫిబ్రవరి 8వ తేదీన ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రతి శనివారం ఒక మండలంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి దశలవారీగా జిల్లాలోని 11 మండలాల్లో పూర్తి చేయనున్నారు. ఫిబ్రవరి 8వ తేదీన వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని 14 ప్రభుత్వ వసతి గృహాల్లో పూర్తి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఫిబ్రవరి 15వ తేదీన రాయపర్తి మండలంలోని 15 ప్రభుత్వ పాఠశాలలు వసతి గృహాల లో 6 నుండి 12 వరకు చదివే పిల్లల కోసం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈరోజు శనివారం వరంగల్, ఖిలా వరంగల్ మండలాలలోని 45 ప్రభుత్వ పాఠశాలలు, వివిధ సంక్షేమ శాఖల వసతి గృహాలలో పూర్తి కార్యక్రమాన్ని నిర్వహించి పిల్లలకుఆ ఎదురయ్యే సమస్యలు పోటీ తత్వం, అడ్డంకులు, సవాళ్లు, అనుకోని పరిస్థితులు , ఒత్తిడీలు, ఎత్తుగడలు, సమయస్ఫూర్తి తదితర అంశాలపై ఒత్తిడిని జయించి సామర్థ్యాలు పెంపొందించుకోవడానికి ఈ కార్యక్రమం తోడ్పడుతుంది.
యూనిసెఫ్, యునెస్కో, డబ్ల్యూహెచ్ఓ, ప్రపంచ ఆరోగ్య సంస్థ బాల బాలికల జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొనుటకు రూపొందించిన అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ స్ఫూర్తి కార్యక్రమంలో విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధికారులు, అపార అనుభవం కలిగిన విశ్రాంత ఉపాధ్యాయులు, 45 ప్రభుత్వ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మిక తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ఓ





ములుగు జిల్లా, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రొయ్యూరును అకస్మికతనికి చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల కొరకై, రోజూ వస్తున్న రోగుల వివరాలను అడిగి తెలుసుకుని, ఆరోగ్య కేంద్రంలోని మందుల నిల్వల గదిని, ల్యాబ్ టెక్నీషియన్ రూమును , రిజిస్టర్ లను పరిశీలించారు. అటు తర్వాత సిబ్బందితో మాట్లాడుతూ వైద్య సిబ్బంది సమయపాలన పాటించి, ప్రజలకు అందుబాటులో ఉండి, మెరుగైన వైద్య సేవలు అందించాలనీ, లేనియెడల శాఖ పరమైన కఠిన చర్యలు ఉంటాయని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్. చంద్రకాంత్, స్టాఫ్ నర్స్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రీ లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): మార్చి 08 న జరిగబోయే జాతీయ లోక్ అదాలత్ కంటే ముందు ఈనెల 26 నుండి మర్చి 07 వరకు ప్రీ లోక్ అదాలత్ లు నిర్వహించడం జరుగుతుందని కక్షిదారులు రాజి మార్గంలో కేసులు పరిష్కారం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, పి. నారాయణ బాబు తెలిపారు. రాజి మార్గంలో పెద్దఎత్తున కేసులు పరిష్కారం చేసే ఉద్దేశంతో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో లోక్ అదాలత్ లు నిర్వహించడం జరుగుతుందని జడ్జి తెలిపారు. రాజి పడదగిన అన్ని సివిల్, క్రిమినల్, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్ ఫండ్ కేసులు, వైవాహిక కేసులు, ఆస్థి తగాదాలు, అన్ని రకాల ట్రాఫిక్ కేసులు పరిష్కరించబడతాయని వారు అన్నారు. క్షణిక ఆవేశాలకు పోయి, పగలు, పంతాలు పెంచుకొని కేసుల్లో ఇరికితే, పోలీస్ స్టేషన్లు కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని, విలువైన సమయం, మనశాంతి మరియు డబ్బు కోల్పోవాల్సి వస్తుందని జడ్జి అన్నారు. రాజి మార్గమే రాజా మార్గమని, సోదరభావంతో స్నేహపూర్వక వాతారణంలో ప్రజలు జీవించాలని వారు సూచించారు .

# నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో అడ్వెంచర్ క్యాంప్

హనుమకొండ జిల్లా, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): నేడు నెహ్రూ యువ కేంద్రం, హనుమకొండ జిల్లా "మై భారత్" ప్రోగ్రామ్ కింద వరంగల్ కోట, గుండు చెరువు పరిసర ప్రాంతంలో అడ్వెంచర్ క్యాంప్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి నెహ్రూ యువ కేంద్రం ఉపదర్శకుడు చింతల అన్వేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన హనుమకొండ జిల్లా యువజన మరియు క్రీడల అధికారి గుగులోతు అశోక్ కుమార్ మాట్లాడుతూ, "అడ్వెంచర్ క్యాంప్ ద్వారా శారీరక దృఢత, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పని చేసే నైపుణ్యం, సహకార భావన, సమస్యల పరిష్కార సామర్థ్యం, విమర్శనాత్మక ఆలోచన, భయాలను అధిగమించడం వంటివి అభివృద్ధి చెందుతాయి. ముఖ్యంగా, బాలికలు తమ సామర్థ్యాన్ని ఏ రంగంలోనైనా ప్రదర్శించవచ్చు" అని పేర్కొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన జాతీయ యువజన పురస్కార గ్రహీత మండల పరశురాములు (భారత ప్రభుత్వ పురస్కార విజేత) మాట్లాడుతూ, "అడ్వెంచర్ క్యాంప్ అనేది ప్రత్యేకమైన అనుభవాన్ని అందిస్తూ, శారీరక, మానసిక మరియు సామాజిక నైపుణ్యాలను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది వ్యక్తులను తమ పరిమితులను దాటి ముందుకు సాగేందుకు ప్రోత్సహించి, సహజ వాతావరణాన్ని మరింతగా అర్థం చేసుకునేలా చేస్తుంది" అని అన్నారు. ఇది భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన 'మై భారత్' కార్యక్రమం ద్వారా యువతకు గొప్ప వేదికగా మారుతోంది. ఇంకా, "భారత ప్రభుత్వం అంతర్జాతీయ యువ మార్పిడి కార్యక్రమాలను ప్రారంభించాలని కోరుతున్నాను" అని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా పర్యాటక అధికారి ఎం. శివాజీ, ప్రభుత్వ పింగ్లే డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి, వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని, డా. సువర్ణ (ఎన్సీసీ అధికారి), డా. మమత, డా. రత్నమాల (ఎన్ఎస్ఎస్ అధికారులు), డా. సురేశ్ బాబు, ఆర్. రాజేశ్వరి, అడ్వెంచర్ కోచ్‌లు పి. అన్విత, ఈశ్వర్ పాల్గొన్నారు. ఈ రోజు పింగ్లే డిగ్రీ కళాశాల విద్యార్థినుల కోసం రాక్ క్లైంబింగ్, లేడర్ క్లైంబింగ్, కయాకింగ్, టీమ్ బిల్డింగ్ వంటి మొత్తం అడ్వెంచర్ కార్యకలాపాలను విజయవంతంగా నిర్వహించారు.








## రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు రావద్దు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): మార్చి రెండవ తేదీ నుండి ప్రారంభమయ్యే రంజాన్ మాసం కు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రంజాన్ మాసంలో చేయవలసిన ఏర్పాట్లపై శనివారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులు మరియు ముస్లిం మత పెద్దలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలోని అన్ని మసీదుల వద్ద పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, మసీదుల ఆవరణలో పిచ్చి మొక్కలు, చెత్త ఎప్పటికప్పుడు పరిశుభ్రం చెయ్యాలని, మంచినీటి సరఫరా లో భాగంగా బావులు, ట్యాంకులు శుభ్రం చేసి బ్లీచింగ్ చెల్లించాలని పంచాయతీ అధికారులు ఆదేశించారు. రంజాన్ మాసంలో నిర్వహించే ప్రార్థన సమయానికి అనుగుణంగా రెండు పూటలా త్రాగునీరు సరఫరా చేయాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్థన సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టాలని, మసీదు పెద్దలకు ఆ ప్రాంతం లైన్మెన్ ఫోన్ నెంబర్ అందుబాటులో ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశించారు. వేసవిలో ఎండ భావం వల్ల ఇబ్బందులు కలక్కుండా ముందస్తు చర్యలు, పర్యవేక్షణ చేపట్టాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రార్థన మందిరాల వద్ద పట్టిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయవలసిందిగా పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. రంజాన్ పర్వదినం రోజు సరిపడా పాలు అందుబాటులో ఉండే విధంగా విజయ డైరీ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయవలసిందిగా సిపిఓ సంజీవరావు ఆదేశించారు. జిల్లాలోని ఉన్న మసీదులు మరియు వాటి మత పెద్దల వివరాలను అందజేయాల్సిందిగా కలెక్టర్ కోరారు. రంజాన్ మాసం సందర్భంగా ప్రజలకు వస్తువులు కొనుగోలు చేయటానికి ఇబ్బందులు కలగకుండా ఎక్కువ సమయం దుకాణాలు తెరిచి ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారిని ఆదేశించారు. ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలందరూ ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, పోలీస్ శాఖ అధికారులు, కార్మిక శాఖ అధికారి, ఆర్ ఎం బి ఈఈ వెంకటేశ్వర్లు మరియు విద్యుత్ శాఖ అధికారులు, ముస్లిం మత పెద్దలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణాల పట్ల జాప్యం తగదు



### మరుగుదొడ్లను వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలి

### నిధులు దుర్వినియోగం అయితే చర్యలు తీసుకుంటాం

జనగామ జిల్లా, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): మంజూరైన ప్రతి మరుగుదొడ్డిని నిబంధనల మేరకు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ఆదేశించారు. శనివారం జిల్లాలో స్టేషన్ ఘన్పూర్ మండలం నమిలిగొండ గ్రామంలో క్షేత్ర స్థాయిలో ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. జనగామ జిల్లాలో మంజూరైన ప్రతి మరుగుదొడ్డిని లబ్ధిదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఈనెల 28వ తేదీ లోపు నిబంధనకు లోబడి రెండు గుంతలు, వై జంక్షన్ ఛాంబర్, డోరు తో సహా పూర్తిస్థాయిలో నిర్మించుకొని వాడుతున్నట్లు లబ్ధిదారుని ఫోటోతో పాటు బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డు , ఉపాధి హామీ జాబ్ కార్డు వివరాల జిరాక్స్ ప్రతులని సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శికి అందజేసి అంతర్జాలంలో అట్టి వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చే 12,000 ప్రోత్సాహకాన్ని పొందాలని, ఒకవేళ ఈ నెల ఫిబ్రవరి 28 లోపు అట్టి నిర్మాణం పూర్తి చేసుకోలేని పక్షంలో 12 వేల రూపాయల ప్రోత్సాహకాన్ని కోల్పోతారన్నారు. సకాలంలో స్పందించకపోతే లబ్ధిదారుల కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులు వృధా అవుతాయని, భవిష్యత్తులో మరుగుదొడ్లు నిర్మించుకోలేని లబ్ధిదారులకు మళ్ళీ నిధులు మంజూరీ కావని స్పష్టం చేశారు. మరుగుదొడ్డి నిర్మించుకున్న లబ్ధిదారులను కలిసి మాట్లాడారు. మరుగుదొడ్ల వినియోగం కుటుంబ ఆత్మగౌరవాన్ని కాపాడుతుందని ఇది ప్రతి ఇంటికి అవసరం అన్నారు. ఎంపిడిఓలు, గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులని ఆదేశిస్తూ ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్ మరుగుదొడ్ల బిల్లులను ఈనెల 28 లోపు నిబంధన మేరకు పూర్తి చేయించి, వివరాలని నమోదు చేయించి, పేమెంట్ కొరకు జిల్లా కేంద్రానికి పంపించాలని ఆదేశించారు. ఈ ప్రత్యేక కార్యక్రమం స్వచ్ఛభారత మిషన్ జిల్లా కోఆర్డినేటర్ - కరుణాకర్ , అదనపు డీ.ఆర్.డీ.ఓ చంద్రశేఖర్,ఎంపిడివో విజయశ్రీ, ఎంపిఓ నర్సింహారావు , ఎపిఓ ప్రేమయ్య, పంచాయతీ కార్యదర్శులు యేసు మణి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## డెక్కన్ సిమెంట్ ఆధ్వర్యంలో రివర్స్ ఆస్మాసిస్ నీటిశుద్ధి యంత్రాల ఏర్పాటు

సూర్యాపేట, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలోని సిమెంట్ లిమిటెడ్ సంస్థ యజమాన్యం ఆధ్వర్యంలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ యన్, శ్రీనివాస రాజు, చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్, నాగమల్లేశ్వర రావు, పర్యవేక్షణలో, ప్రజా ఆరోగ్య మౌలిక వసతుల రూపకల్పనలో భాగంగా మండలంలోని కొత్త తండా గ్రామంలో సుమారు 7 లక్షల వ్యయంతో, రివర్స్ ఆస్మాసిస్ నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామంలో దక్కన్ సిమెంట్స్ ఏర్పాటు చేసిన ఇట్టి వాటర్ ప్లాంట్ ద్వారా సురక్షిత మంచినీరు అందరికీ అందుబాటులో ఉంటుందని, దీనివల్ల ప్రజలు ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని పిల్లలు వృద్ధులు అనారోగ్యాల బారిన పడకుండా కాపాడుకోగలుగుతామని వివరిస్తూ, ఆరోగ్యంగా ఉండే పల్లెలు మాత్రమే దేశ అభివృద్ధికి దోహదపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు దక్కన్ సిమెంట్స్ కర్మాగార యజమాన్యానికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు





మహబూబాబాద్ జిల్లా, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): శనివారం బయ్యారం మండలం గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని, కొత్తపేట సబ్ సెంటర్ పరిధిలోని నామాలపాడు, సమ్మక్క సారక్క టెంపుల్ పరిధిలో "సంపూర్ణ సురక్ష కేంద్రం" ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ, ఈ మెగా హెల్త్ క్యాంపు దాదాపు 284 మందిని ఓపి ద్వారా పాల్గొన్నారని , ఇందులో అందరికీ జనరల్ చెకప్ తో పాటు బీపీ షుగర్, చెవి ముక్కు గొంతు, స్త్రీ వైద్య నిపుణులచే స్త్రీలను కూడా పరీక్షలు చేశామన్నారు. అదేవిధంగా శ్రీ సత్య లైన్స్ ఐ హాస్పిటల్స్ సహాయ సహకారంతో ఉచిత కంటి పరీక్షలు చేయడం జరిగిందని రెండు వారాల నుంచి దగ్గు ఉన్న వాళ్ళందరికీ, క్షయ వ్యాధికి సంబంధించిన తెమడ పరీక్ష తీసుకున్నామన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ కుమార్,స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ కీర్తి, డాక్టర్ ఉస్మాన్, డాక్టర్ సాగర్, డాక్టర్ వరుణ్, డాక్టర్ శివ, డాక్టర్ పృథ్వి, హెల్త్ ఎడ్యుకేటర్స్ కెవి రాజు, పురుషోత్తం సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, ఎన్ టి ఈ పి కోఆర్డినేటర్ నీలిమ శ్వేత, అశోక్, సంపూర్ణ సురక్ష కేంద్ర మేనేజర్ రమేష్, కౌన్సిలర్ రమేష్ ఎస్టీ రమేష్, నూతన్, ఫార్మసిస్ట్ ప్రసాద్ సూపర్వైజర్ కృష్ణ చైతన్య, దిశ సారయ్యలు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాటశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్





మహబూబాబాద్ జిల్లా, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): శనివారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం ఆశ్రమ బాలుర, బాలికల పాటశాలను, మహాత్మా జ్యోతి బాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాలయాన్ని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో ఆకస్మికంగా తనిఖీ చేసారు.

ఈ సందర్భంగా మెనూ ప్రకారంగా భోజనం రుచికరంగా అందించాలని, విద్య బోధిస్తున్న తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్, పడక గదులు, పరిసరాలు, స్టోర్ రూం, వంటగదులను అదనపు కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. వేడి వేడి పౌష్టికరమైన ఆహారాన్ని మెనూ ప్రకారం అందించాలని సూచించారు. ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పాట్యంశాలలోని పలు అంశాలపై ప్రశ్నలు వేసి వారి యొక్క తెలివితేటలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో సంబందిత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య యాజమాన్యం పై కేసులు నమోదు చేయాలి

### పిడిఎస్యూ ఆధ్వర్యంలో డిమాండ్




హనుమకొండ, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): శనివారం హనుమకొండలోని శ్రీచైతన్య స్కూల్ ముందు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమన్ని ఉదేశ్యంచి పిడిఎస్యూ రాష్ట్ర నాయకులు మర్రి మహేష్ మాట్లాడుతు శ్రీ చైతన్య, నారాయణ, ఎస్ఆర్ లాంటి కార్పొరేట్ విద్యాసంస్థలల్లో విద్యార్థుల హత్మహత్యలు భాదకారణం ఈ మరణలపై ప్రభుత్వం స్పందించకపోవడం విచారణ చెప్పటకపోవడం దూర్మార్గమైనది అని అన్నారు అంతే కాకుండ కార్పొరేట్ విద్యాసంస్థలు వారి ర్యాగ్ ల కోసం విద్యార్థులపై ఒత్తిడి వలనే అనేకమంది హాత్మ హత్యలు చేసుకుంటున్నారు అని కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వాసులుచేస్తూ విద్యార్థుల తల్లి తండ్రుల రక్తం తాగుతున్నరు అని తక్షణమే కార్పొరేట్ విద్యసంస్థ లపై చర్యలు తీసుకోవాలని శ్రీ చైతన్య విద్యాసంస్థయాజమాన్యం పై కేసులు నమోదు చేసి పర్మిషన్ న్ని రద్దు చేయలన్ని లేనియాడాలా పెద్ద ఎత్తు ఉద్యమలు చేస్తాం.అని ఎచరిస్తునాం అని అన్నారు. ఈకార్యక్రమంలో పీడిఎస్యూ నాయకులు పవన్, వినయ్, అనిల్, రాజేష్, సంతోష్, గణేష్, అశోక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

**కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



సూర్యాపేట, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): పుట్టబోయేది ఆడబిడ్డ, మొగ బిడ్డ అని పరీక్షలు చేసి తెలుసుకొన్నా, ఆడపిల్ల అని తెలుసుకుని అబార్షన్ చేసినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ హెచ్చరించారు. శనివారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో గర్భధారణ పూర్వ మరియు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ ప్రక్రియ నిషేధ చట్టంపై సమీక్షించారు. ఈ చట్టంపై అందరూ అధికారులు విస్తృతంగా జిల్లాల్లో అవగాహన కల్పించాలని అన్నారు. వైద్యశాఖ అధికారులు జిల్లాలో నిర్వహిస్తున్న అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లను విరివిరిగా తనిఖీ చేయాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో పాఠశాలలో కళాశాలలు, డిగ్రీ కళాశాలలో ,వైద్య కళాశాలలో మరియు కేజీబీవీ పాఠశాలలలో ఈ చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రజలు ఎక్కడైతే సమూహంగా ఉన్నచోట చట్టం యొక్క ప్రాముఖ్యత ప్రాధాన్యత పై ప్రచార సామాగ్రి కళాజాతతో ప్రచారం చేయాలన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన అబార్షన్లు చేసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం జిల్లాలో ఈ చట్టంపై నిర్వహిస్తున్న కార్యక్రమాలపై తీసుకున్న చర్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిత రాణి, డాక్టర్ నాజియా, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చంద్రశేఖర్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీశైలం, డాక్టర్ నాగరాజు, డీఎస్పీ రవి తదితరులు పాల్గొన్నారు.

# వసుదైక కుటుంబంతో మమతల దీపాలు వెలిగించిన పినాకిల్

**బాల్యం నుండే మార్పు రావాలి,బందాలు పెరగాలి**

**పినాకిల్ విద్యా సంస్థల చైర్మన్ మదార్**





సూర్యాపేట, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలోని పినాకిల్ పాఠశాలలో వసుదైక కుటుంబం మాది, జగమంతా కుటుంబం మాది మరియు గ్రాండ్ పేరేంట్స్ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. నేటి బంధుత్వాలు నేడు తెగిన గాలిపటాలు భేషజాల సుడి గాలికి కొట్టుకు పోతున్న కాగితాలు ఆర్థిక సంబంధాల అడకత్తెరలో ముక్కలౌతున్న పోకచెక్కలుగా మారాయి. అందుకే హృదయం తో స్పందించి, మనసులో మదించి, ఆలోచనల అగ్ని కణం రగిలించి అక్షర లక్షలతో ముందుకు సాగుతున్నది పినాకిల్ పాఠశాల. ఈ సందర్భంగా పినాకిల్ విద్యా సంస్థల అధినేత మదార్ మాట్లాడుతూ అనుబంధాల లోగిలి, రక్త సంబంధాల వాకిలి, ప్రేమానురాగాల కౌగిలి మరియు మానవత్వానికి మనిషి జీవితానికి పేగుబంధానికి ప్రేమానురాగాలకి రక్తబంధానికి నిదర్శనం మన బంధుత్వాలు, కుటుంబ వ్యవస్థ రోజు రోజుకు నశించిపోతుందని అన్నారు. అందుకే రోజు రోజుకు ఓల్డ్ ఏజ్ హోం ల సంఖ్యలు పెరుగుతూ పోతున్నాయని, బాల్యం నుండే మార్పు రావాలి,బందాలు పెరగాలి, అమ్మమ్మ, నానమ్మ ల కథలు వినాలి, తాతయ్య నేర్పే మర్యాదలు నేర్వాలి. కుటుంబంలో ఉండే ఆనందం తెలపాలి, అది మనింటినుండే ప్రారంభం కావాలి, కలసి బోజనం చేసి, కలసి ముచ్చటించడం నేర్వాలి,ఉమ్మడి కుటుంబ వ్యవస్థను కాపాడాలన్నారు. అలాగే విద్యార్థి,విద్యార్థులు తమ ప్రతిభ తో సాంస్కృతిక కార్యక్రమాలను అలరించారు. అనంతరం తమ అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలను తము ఘనంగా సత్కరించారు. ఈ వసుదైక కుటుంబం కార్యక్రమంతో మళ్ళీ ప్రపంచానికి మన దేశం వసుదైక కుటుంబం అని చాటి చెబుదాం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు, శ్రేయోభిలాషులు, పురప్రముఖులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# టాటా ఏ ఐ లైఫ్ ఇన్సూరెన్స్ సంకల్ప యాత్ర మజ్జిగ వితరణ



హన్మకొండ, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): హనుమకొండలోని పెట్రోల్ బంక్ వద్ద టాటా ఎఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ హనుమకొండ బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో టాటా ఎఐఎ సంకల్ప్ యాత్రలో భాగంగా నేడు మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో డిడిఓఎ వినోద్ కుమార్, బ్రాంచ్ మేనేజర్ లక్ష్మణ్, ఏడిఓటి ప్రవీణ్ కుమార్, మరియు సహ ఉద్యోగులు, మరియు లీడర్స్, అడ్వైజర్స్ వారి ఆధ్వర్యంలో ఈ యొక్క మజ్జిగ వితరణ కార్యక్రమంలో నిర్వహించగా ఈ సందర్భంగా డిడిఓఏ వినోద్ మాట్లాడుతూ కోటి మందికి బీమా ఇవ్వడం లక్ష్యంగా ప్రతినెలా ఏదో ఒక వినూత్న కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన, మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని ప్రజల యోగక్షేమాల దృశ్య నేడు మజ్జిగ ఇతర కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వారు అన్నారు.




# సోమప్ప ఆలయం చరిత్ర ఘనం అభివృద్ధి శూన్యం



**నిర్లక్ష్య ధోరణిలో సోమప్ప ఆలయ అభివృద్ధి**

**ఆదాయం లేక అభివృద్ధి శూన్యం**

**ప్రజాప్రతినిధుల హామీలు పేపర్ ప్రకటనలకే పరిమితం**

**దాతల సహకారం, చందాలతో జాతర నిర్వహణ**

**ఈ నెల 24 నుండి 26 వరకు జాతర**

**ఇరుకురోడ్లు, అరకొర వసతులు**

**చాలిచాలని సౌకర్యాలతో దర్శన ఏర్పాట్లు**

**నేటికి భక్తులకు కనీస వసతులు కరువు**

**ప్రభుత్వం నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలి : భక్తులు**



సూర్యాపేట, ఫిబ్రవరి 22 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం సోమవరం బూర్గుల తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సోమప్ప ఆలయం నేటికీ అభివృద్ధికి నోచుకోలేదు.వందల సంవత్సరాల చరిత్ర ఉన్న అభివృద్ధి ఆమడదూరంలో ఉంది. ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తామని ప్రభుత్వాలు పేపర్ ప్రకటనలకే పరిమితం అయ్యాయి.అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు జాతర సందర్భంలో వచ్చి హడావిడి అర్బటమే తప్ప అభివృద్ధికి బాటలు వేయలేక పోతున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పురాతన చరిత్ర గల సోమప్ప ఆలయం పై నిర్లక్ష్యం ఎందుకని అభివృద్ధి సంగతేంటని ప్రశ్నలు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రంలోని ప్రసిద్ధి చెందిన దేవాలయాలన్నింటిలో అభివృద్ధి పనులు జరుగుతున్నా సోమప్ప ఆలయంలో మాత్రం ఎటువంటి అభివృద్ధి పనులు జరుగడం లేదు. ఇరుకురోడ్లు, అరకొర వసతులు, చాలిచాలని సౌకర్యాలతో ఇప్పటికీ సోమప్ప ఆలయంలో దర్శనమిస్తున్నాయి. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా తాత్కాలిక ఏర్పాట్లతో హడావిడి చేసి చేతులు దులుపుకుంటున్నారని భక్తులు విమర్శిస్తున్నారు. ప్రతి సంవత్సరం చందాలు దాతల సహకారంతో తాత్కాలిక వసతులు ఏర్పాట్లు చేసి మమః అనిపిస్తున్నారని,దైవ దర్శనానికి వచ్చే మహిళలు, వృద్ధులు, చిన్నారులు, వికలాంగులకు నేటికీ పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పనలో ఆలయ కమిటీ విఫలం అవుతుంది అని భక్తులు ఆరోపిస్తున్నారు.

## సోమప్ప ఆలయ చరిత్ర

సోమప్ప దేవాలయం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం సోమవరం, బూర్గుల తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఉంది. ఈ శివాలయాన్ని సుమారు 2 వేల సంవత్సరాల క్రిందట నిర్మించారు. ఈ ప్రదేశంలో భృగు మహర్షి తపస్సు చేశాడని చెబుతుంటారు. భృగుమహర్షి తపస్సు చేసిన ప్రదేశం కావడంతో ఇక్కడ కొలువుదీరిన స్వామిని భృగుమాలికేశ్వర స్వామి అని కూడా అంటారు. ఈ సోమప్ప దేవాలయం మూసీ నది ఒడ్డున ఉంది. మూసినదిలో స్నానమాచరించడము ద్వారా సకల పాపాలు నశిస్తాయని భక్తుల నమ్మకం. మూసీ నది అవతలి వైపున గంగామాత విగ్రహం కూడా ఉంది. పిల్లలు కలగనివారు ఈ అమ్మవారి దగ్గర ఉంచిన ఫలమును భక్తితో స్వీకరించి ఆరగిస్తే తప్పకుండా పిల్లలు కలుగుతారని భక్తుల గట్టి విశ్వాసం.



## ప్రభుత్వం నిధులు కేటాయించలేదు

**- ఈవో మృత్యుంజయ శాస్త్రి**

ఆలయం అభివృద్ధి కి ప్రభుత్వం ఎటువంటి నిధులు కేటాయించలేదని, చందాలు, దాతలు సహకారంతో జాతర నిర్వహణ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం లేకపోవడంతో సౌకర్యాలు కల్పనలో వెనుకడుగు పడిందని ప్రభుత్వం స్పందించి పురాతన చరిత్ర గల ఆలయంపై అభివృద్ధికి నిధులు కేటాయించాలని అభివృద్ధి పర్చాలని కోరారు.

## ఆలయం అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలి

**- స్థానికుడు గురవయ్య**

ఎంతో చరిత్ర కలిగి కాకతీయుల కాలం నాటి ఆలయం పై ప్రభుత్వం నిర్లక్ష్యం సరికాదని, ఎండోర్మెంట్ ద్రుష్టి సారించాలని కోరారు. ఆలయం భూములు అన్యాక్రాంతం కావడంతో జాతర సమయంలో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని, పూర్వం తాతల కాలంలో నెల రోజులు జాతర జరుపుకునేవారని నేడు ప్రభుత్వాల నిర్లక్ష్యంతో మూడు రోజులకే పరిమితం అయ్యిందని అన్నారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆలయం అభివృద్ధిపై దృష్టి సారించాలని అభివృద్ధి చేయాలని కోరారు.

## దాతలు, ఆలయ కమిటీ సహకారంతో జాతర నిర్వహణ

**- సత్యనారాయణ (ఆలయ చైర్మన్)**

ప్రభుత్వం పరంగా ఎటువంటి నిధులు రాలేదని, దాతలు, ఆలయం కమిటీ సహకారంతో జాతర నిర్వహిస్తున్నమన్నారు. ఎంతో చరిత్ర గల సోమప్ప ఆలయం అభివృద్ధికి ప్రభుత్వం సహకరించి, అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. దాతల సహకారంతో జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.

# బెంగళూరులో దారుణ ఘటన

- మహిళపై నలుగురు అత్యాచారం
- నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు

**బెంగళూరు, ఫిబ్రవరి 22:** బెంగళూరులో దారుణ ఘటన చోటుచేసుకుంది. కోరమంగళ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ హోటల్‌లో 33 ఏళ్ల మహిళపై నలుగురు యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. గురువారం జ్యోతి నివాస్ కాలేజీ జంక్షన్ వద్ద తాను వేచి ఉండగా.. దాదాపు 20 ఏళ్ల వయసు ఉన్న నలుగురు యువకులు వచ్చి తనతో మాటలు కలిపారని.. ఆ తర్వాత స్నేహంగా మెలిగి డిన్నర్‌కు ఆహ్వానించినట్లు బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు వెల్లడించారు. డిన్నర్ పూర్తయ్యాక ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించి.. ఓ ప్రైవేటు హోటల్ టెర్రాస్‌పైకి తీసుకెళ్లి సామూహిక అత్యాచారానికి ఒడిగట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయం గురించి ఎవరికీ చెప్పొద్దని ఆమెను బెదిరించి.. శుక్రవారం ఉదయం 6గంటలకు విడిచిపెట్టారని పేర్కొన్నారు. ఉదయం ఇంటికి చేరుకున్నాక జరిగిన దారుణం గురించి భర్తకు వివరించగా.. పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. బాధిత కుటుంబం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై డిప్యూటీ కమిషనర్ సారా ఫాతిమా మాట్లాడుతూ.. శుక్రవారం ఉదయం 7.30 -8గంటల సమయంలో ఈ ఘటనపై తమకు సమాచారం అందిందన్నారు.



ఈ దారుణానికి ఒడిగట్టిన నలుగురు నిందితులను అరెస్టు చేసి.. బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం బాగానే ఉన్నట్లు తెలిపారు. అయితే, ఆ యువకులతో ఆమె ఎందుకు వెళ్లారనే విషయాన్ని తెలుసుకొనేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. దిల్లీకి చెందిన ఈ మహిళ తన భర్తతో బెంగళూరులో స్థిరపడ్డారని, ఆమె క్యాటరింగ్ సర్వీసెస్‌లో పనిచేస్తుందని పోలీసులు వివరించారు. నిందితులు తమ స్నేహితుడిని కలిసేందుకు అక్కడికి వెళ్లినట్లుగా ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. అయితే, ఈ నలుగురికీ ఒకరితో మరొకరికి పరిచయం ఉందా? అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నిందితుల్లో ముగ్గురు పశ్చిమ బెంగాల్‌కు చెందినవారు కాగా.. ఒకరు ఉత్తరాఖండ్‌కు చెందినవారిగా గుర్తించారు. వీరంతా వివిధ హోటళ్లలో చెఫ్‌లు, వెయిటర్లు, హెల్పర్లుగా పనిచేస్తున్నారని పోలీసులు తెలిపారు.



# మారిషస్ స్వాతంత్ర్యోత్సవాల అతిథిగా మోడీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22 : మారిషస్ స్వాతంత్ర్యోత్సవ వేడుకల్లో ప్రధాని మోడీ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ మేరకు ప్రధాని మోడీకి ఆహ్వానం అందింది. వచ్చే నెలలో జరిగే మారిషస్ 57వ స్వాతంత్య్ర దినోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ గౌరవ అతిథిగా హాజరవుతారని మారిషస్ ప్రధాని నవీన్ రామ్‌గూలమ్ ప్రకటించారు. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలకు రాబోయే వేడుక సాక్ష్యంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రఖ్యాత ప్రపంచ అధినేతల్లో మోదీ ఒకరని.. బిజీ షెడ్యూల్‌లోనూ ఆయన తమ ఆహ్వానాన్ని అంగీకరించడం గౌరవంగా భావిస్తున్నామని ఆయన వ్యాఖ్యానించారు. 1968 మార్చి 12న బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందిన మారిషస్‌కు స్వాతంత్య్రం దక్కింది. నాటినుంచి మారిషస్ ఏటా మార్చి 12ను నేషనల్ డేగా నిర్వహించుకుంటోంది. కాగా గతేడాది భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మారిషస్ జాతీయ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా యూనివర్సిటీ ఆఫ్ మారిషస్ ఆమెకు గౌరవ డాక్టర్ ఆఫ్ సివిల్ లాను ప్రదానం చేసింది. ఇప్పుడు ప్రధాని మోడీ హజరవుతారు. ఈ రెండు దేశాల మధ్య పటిష్ట బందం ఉంది.

# ఫాల్కన్ ఇన్వాయిస్ కేసులో దర్యాప్తు

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 :** ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంట్ పేరుతో వేల మందిని మోసం చేసిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తును ముమ్మరం చేసింది. ఫాల్కన్ క్యాపిటల్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు నమోదు చేయడంతో విచారణ మరింత వేగవంతమైంది. హైదరాబాద్ హైటెక్ సిటీ హుడా ఎన్‌క్లేవ్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించిన ఈ సంస్థ, ఇన్వాయిస్ డిస్కౌంట్ పేరుతో అధిక లాభాలను వాగ్దానం చేసి, రూ.1,700 కోట్ల మేర నిధులను సమీకరించింది. సైబరాబాద్ ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ నివేదిక ప్రకారం, ఈ సంస్థ నిర్వాహకులు దుబాయ్, మలేషియా సహా 14 షెల్ కంపెనీలకు రూ.850 కోట్లను మళ్లించినట్లు నిర్ధారణ అయ్యింది.





## ఆర్బీఐ మాజీ గవర్నర్ శక్తికాంతదాస్‌కు కీలక పోస్టు

రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ శక్తికాంత దాస్.. ప్రధాని నరేంద్ర మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ–2గా నియమితులయ్యారు. ప్రధాని మోదీ పదవీకాలంతో సమానంగా లేదా తదుపరి ఉత్తర్వులు జారీ చేసేవరకు ఆయన ఈ పదవిలో కొనసాగుతారని కేంద్ర నియామకాల క్యాబినెట్ కమిటీ తెలిపింది. ఇదిలా ఉండగా.. గుజరాత్ కేడర్‌కు చెందిన విశ్రాంత ఐఏఎస్ అధికారి పీకే మిశ్రా ప్రస్తుతం ప్రధాని మోదీకి ప్రిన్సిపల్ సెక్రటరీగా వ్యవహరిస్తున్నారు. 1980 బ్యాచ్ విశ్రాంత ఐఏఎస్ అధికారి శక్తికాంతదాస్ 2018 డిసెంబరు నుంచి ఆరేళ్లపాటు ఆర్బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. అంతక్రితం రెవెన్యూ, ఆర్థిక వ్యవహారాల విభాగాల్లో కార్యదర్శిగా చేశారు. పదవీ విరమణ అనంతరం 15వ ఆర్థిక కమిషన్ సభ్యుడిగా, జీ20 షెర్పాగా వ్యవహరించారు. నాలుగు దశాబ్దాలకుపైగా పాలనపరంగా పలు విభాగాల్లో పనిచేసిన అనుభవం ఆయన సొంతం. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ అమలులోనూ శక్తికాంతదాస్ కీలక పాత్ర పోషించారు.




## ఈపీఎస్-95 పెన్షనర్ల డిమాండ్లపై కేంద్రం సానుకూల స్పందన

ఉద్యోగ భవిష్య నిధి చందారులకు ఈపీఎస్–95 కింద చెల్లించే కనీస పెన్షన్ మొత్తాన్ని పెంచేందుకు కేంద్రం సానుకూలత వ్యక్తంచేసింది. కనీస పెన్షన్ సహా పలు డిమాండ్ల సాధనకు ఏళ్లుగా పోరాటం చేస్తున్న ఈపీఎస్–95 ఆందోళన కమిటీ శనివారం ఈ విషయాన్ని వెల్లడించింది. ఇటీవల కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయతో జరిపిన చర్చల్లో సానుకూల స్పందన వచ్చినట్లు పెన్షనర్ల సంఘం వెల్లడించింది. ఇదే జరిగితే దేశంలో 78 లక్షల మందికి ప్రయోజనం కలగనుందని కమిటీ తెలిపింది. ఈపీఎస్–95 కింద చెల్లించే కనీస పెన్షన్‌ను రూ.7వేలకు పెంచాలని కమిటీ ఎప్పటి నుంచో ఆందోళన కమిటీ కోరుతోంది. దీంతోపాటు పెన్షనర్లు, వారి జీవిత భాగస్వామికి ఉచిత ఆరోగ్య బీమా కల్పించాలన్న డిమాండ్ కూడా ఉంది. అధిక పెన్షన్‌కు సంబంధించిన దరఖాస్తుల్లో తప్పులు సవరించాలనీ కోరుతున్నారు. వాస్తవానికి బడ్జెట్‌లోనే పెన్షన్‌కు సంబంధించి ఎలాంటి ప్రకటనా రాకపోవడంతో పెన్షనర్లు ఒకింత నిరాశకు గురయ్యారు. ఈ నేపథ్యంలో కార్మిక శాఖ, ఆర్థిక శాఖతో శుక్రవారం ఆందోళన కమిటీ భేటీ అయ్యింది. త్వరలోనే సమస్యకు పరిష్కారం చూపుతామని మాండవీయ హామీ ఇచ్చినట్లు కమిటీ జాతీయ అధ్యక్షుడు అశోక్ రౌత్ వెల్లడించారు. మరోవైపు ఈపీఎఫ్ సెంట్రల్ బోర్డు ఆఫ్ ట్రస్టీల సమావేశం ఫిబ్రవరి 28న జరగనుంది. ఈ భేటీలో వడ్డీ రేట్లపై నిర్ణయం తీసుకోనున్నారు.




## భారత్‌లో టెస్లా కార్ల ధర ఎంత ఉండొచ్చు?

### దేశీయ కంపెనీలకు నిజంగా పోటీయేనా?

అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా భారత మార్కెట్లోకి ప్రవేశానికి సిద్ధమవుతోంది. ఇప్పటికే ఈ సంస్థ ఇక్కడ నియామకాలు ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో టెస్లా కార్లు ఏ ధరలో దేశీయంగా తీసుకొస్తారనే దానిపై ఆసక్తి నెలకొంది. ఈ విషయంపై గ్లోబల్ క్యాపిటల్ మార్కెట్ కంపెనీ సీఎల్ఎస్ఏ ఓ నివేదికను విడుదల చేసింది. దిగుమతి సుంకాన్ని 20 శాతం కంటే దిగువకు తీసుకొచ్చినా టెస్లాలో చౌకైన కారు ధర రూ.35 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు ఉంటుందని అంచనా వేసింది. ప్రస్తుతం అమెరికాలో టెస్లా తన చౌకైన మోడల్ 3 కారు దాదాపు 35 వేల డాలర్లు (సుమారు రూ.30.4 లక్షలు)గా ఉందని సీఎల్ఎస్ఏ తన నివేదికలో తెలిపింది. భారత్‌లో దిగుమతి సుంకాల్ని 15–20 శాతానికి తగ్గించడంతో పాటు, రోడ్ ట్యాక్స్, బీమా వంటి అదనపు ఖర్చులు కలిపితే ఈ మోడల్ ధర 40 వేల డాలర్లు (సుమారు రూ.35–40 లక్షలు)గా ఉండొచ్చని పేర్కొంది. దేశీయంగా మహీంద్రా ఎక్స్ఈవీ 9ఈ, హ్యుందాయ్ ఇ–క్రెటా, మారుతీ సుజుకీ ఇ–విటారా.. వంటి దేశీయ ఈవీ తయారీ సంస్థలు విక్రయించే మోడళ్లతో పోలిస్తే ధర 20–50 శాతం ఎక్కువే. కాబట్టి ప్రైస్ సెగ్మెంట్‌లో భారత్‌లోని ఈవీ సంస్థలకు ఇది పోటీగా నిలిచే అవకాశం లేదని నివేదిక అభిప్రాయపడింది. ఒకవేళ టెస్లా రూ.25 లక్షల ధరతో ప్రత్యేకంగా ఎంట్రీ–లెవల్ మోడల్‌ను భారత్‌లో తీసుకొస్తే.. అప్పుడు ఆ ధరలో కార్లను విక్రయిస్తున్న మహీంద్రా అండ్ మహీంద్రాతో టెస్లాకు పోటీ ఇచ్చే అవకాశం ఉంది. ఈ కారణంతోనే నిన్నటి ట్రేడింగ్ సెషన్‌లో ఎంఅండ్ఎం షేర్లు నష్టపోయాయి. అయితే భారత్‌లో ఈవీ వినియోగం.. చైనా, యూరప్, అమెరికా కంటే తక్కువ ఉండడం వల్ల టెస్లా ఎంట్రీ భారత వాహన సంస్థలపై గణనీయమైన ప్రభావం చూపబోదని నివేదిక తెలిపింది. అంతేకాదు.. భారత్‌లో రాయల్ ఎన్‌ఫీల్డ్ క్లాసిక్ 350 కంటే హార్లే డేవిడ్‌సన్ ఎక్స్440 ధర 20 శాతం అధికం. రాయల్ ఎన్‌ఫీల్డ్ క్లాసిక్ 350 నెలకు 28 వేల యూనిట్లు విక్రయాలు జరుగుతుంటే.. హార్లే బైక్స్ కేవలం నెలకు 1500 యూనిట్లు మాత్రమే అమ్ముడవుతున్నాయి. ముఖ్యంగా భారత్ వంటి దేశాల్లో ధరను చాలా కీలకంగా పరిగణనలోకి తీసుకుంటారని నివేదిక అభిప్రాయపడింది. అందుకే పెద్దసంఖ్యలో కస్టమర్లను ఆకర్షించడం టెస్లాకు సవాలుగా మారుతుందని సీఎల్ఎస్ఏ అంచనా వేసింది.

# జీవితాంతం పింఛను కోసం

ఒకేసారి ప్రీమియం చెల్లించి, జీవితాంతం క్రమం తప్పని ఆదాయం కోరుకుంటున్నారా? ఇలాంటి వారిని లక్ష్యంగా చేసుకొనే ప్రభుత్వ జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) సరికొత్త పింఛను పాలసీ స్మార్ట్ పెన్షన్ ప్లాన్‌ను తీసుకొచ్చింది. మరి దీని వివరాలేమిటో తెలుసుకుందామా.. పదవీ విరమణ తర్వాత సురక్షిత పథకాలను ఎంచుకునేందుకే చాలామంది మొగ్గు చూపిస్తుంటారు. అనిశ్చితిగా ఉండే మార్కెట్ ఆధారిత పథకాలు కాస్త మంచి రాబడిని అందిస్తున్నా.. ఎలాంటి ఇబ్బందీ ఉండకుండా రాబడి హామీ పథకాలు ఎక్కువ మందిని ఆకర్షిస్తుంటాయి. ఇలాంటి పథకమే ఎల్ఐసీ స్మార్ట్ పెన్షన్ ప్లాన్. ఇది నాన్‌పార్టిసిపేటింగ్, నాన్ లింక్డ్, వ్యక్తిగత, ఇమ్మీడియట్ యాన్యుటీ పాలసీ. ప్రీమియం చెల్లించిన వెంటనే యాన్యుటీ (పింఛను) ప్రారంభమవుతుంది.

- 18 ఏళ్లు పూర్తయిన వారెవరైనా సరే ఈ పాలసీలో చేరొచ్చు. కొన్ని షరతులకు లోబడి 100 ఏళ్ల వరకూ పాలసీలో చేర్చుకుంటారు.
- కనీస యాన్యుటీ కొనుగోలు ధర రూ.1,00,000. ఎలాంటి గరిష్ఠ పరిమితీ లేదు.
- కనీస యాన్యుటీ మొత్తం నెలకు రూ.1,000. మూడు నెలలకు రూ.3,000. ఆరు నెలలకు రూ.6,000. ఏడాదికోసారి కావాలనుకుంటే రూ.12,000. నెలకు కనీసం రూ.1,000 పింఛను వచ్చేలా ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది.
- గరిష్ఠంగా ఎంత యాన్యుటీ కావాలనుకున్నా తీసుకోవచ్చు. ఎలాంటి పరిమితీ లేదు.
- పాలసీదారుడు తన వరకే పింఛను వచ్చేలా ఏర్పాటు చేసుకోవచ్చు. ఇందులో దాదాపు 14 రకాల ఆప్షన్లు ఉన్నాయి. లేదా తన తదనంతరం జీవిత భాగస్వామికీ యాన్యుటీ లభించేలా జాయింట్ లైఫ్ యాన్యుటీ ఆప్షన్‌నూ తీసుకోవచ్చు. ఇందులో 7 రకాలున్నాయి.




- పాలసీని తీసుకున్న తర్వాత మూడు నెలల నుంచి దీనిపై రుణం తీసుకోవచ్చు. పాలసీదారుడు మరణిస్తే ఎంచుకున్న ఆప్షన్‌ను బట్టి, పూర్తి మొత్తాన్ని నామినీకి చెల్లించడం లేదా జీవిత భాగస్వామికి యాన్యుటీని ఇవ్వడం జరుగుతుంది.
- ఉదాహరణకు 60 ఏళ్ల వ్యక్తి రూ.5లక్షలు చెల్లించి, (ఆప్షన్–ఏ లైఫ్ యాన్యుటీ) పాలసీ తీసుకున్నాడనుకుందాం. అప్పుడు జీవితాంతం నెలకు రూ.3,316 వస్తాయి. మరణించిన తర్వాత నామినీకి రూ.5లక్షలు బీమా సంస్థ చెల్లిస్తుంది. అదే 65 ఏళ్ల వ్యక్తి రూ.5లక్షలు చెల్లించి ఈ ప్లాన్ తీసుకుంటే.. నెలకు రూ.3,612 వరకూ వచ్చే అవకాశం ఉంది.
- వయసు, ఎంచుకున్న ఆప్షన్, చెల్లించిన ప్రీమియాన్ని బట్టి, పింఛను మొత్తం మారుతుంది.

## టాటా సఫారీ స్టెల్త్

టాటా సఫారీ వచ్చి 27 ఏళ్లు అయిన సందర్భంగా ప్రత్యేక ఎడిషన్ సఫారీ స్టెల్త్ ప్రీమియం ఎడిషన్‌ను టాటా మోటార్స్ తీసుకొచ్చింది. కేవలం 2,700 వాహనాలే ఈ ఎడిషన్‌లో విక్రయిస్తామని పేర్కొంది. ఈ ప్రీమియం ఎడిషన్ టాటా హారియర్, సఫారీ రెండింటిలోనూ లభిస్తుంది. తమ వాహనం ప్రత్యేకంగా ఉండాలని కోరుకునే వారిని లక్ష్యంగా చేసుకుని, దీన్ని తీసుకొచ్చినట్లు టాటా మోటార్స్ పేర్కొంది. హారియర్ స్టెల్త్ ధర రూ.25.09 లక్షలు, సఫారీ స్టెల్త్ ధర రూ.25.74 లక్షలు (ఎక్స్ షోరూం–దిల్లీ)గా ఉన్నట్లు తెలిపింది.







## వ్యాపార రుణాలపై ప్రీపేమెంట్ సుంకం రద్దు!

- ప్రతిపాదించిన ఆర్‌బీఐ
- వ్యక్తులు, సూక్ష్మ, చిన్న కంపెనీలకు వర్తింపు

**ముంబయి:** వ్యక్తులు లేదా సూక్ష్మ, చిన్న కంపెనీ (ఎమ్ఎస్ఈ)లు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను ముందస్తుగా పూర్తిగా తీర్చివేయాలని (ఫోర్‌క్లోజర్) భావించిన పక్షంలో బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు విధించే పెనాల్టీలు/ఛార్జీలను రద్దు చేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) శుక్రవారం ప్రతిపాదించింది. టైర్ 1, టైర్ 2 ప్రాథమిక (పట్టణ) కో ఆపరేటివ్ బ్యాంకులు, ప్రాథమిక స్థాయి (బేస్ లేయర్) ఎన్‌బీఎఫ్‌సీలు మినహా, ఇతర నియంత్రిత సంస్థలు చలన వడ్డీ రుణాలపై వ్యక్తులు/ఎమ్ఎస్ఈలు చేసే ముందస్తు చెల్లింపు(ఫోర్‌క్లోజర్)లపై ఎటువంటి ఛార్జీలు/పెనాల్టీలు విధించరాదని ఆర్‌బీఐ ముసాయిదా సర్క్యులర్ స్పష్టం చేసింది. ఎమ్ఎస్ఈ రుణ స్వీకర్తలకు ఈ నిబంధనలు రూ.7.5 కోట్ల రుణ (ఒక్కో గ్రహీతకు) పరిమితి వరకే వర్తిస్తాయి. వచ్చే నెల 21లోపు దీనిపై అభిప్రాయాలు తెలపొచ్చని ఆర్‌బీఐ సూచించింది.

## భారత్‌లోకి 'ఏఐ ఏజెంట్'..

### ఓపెన్ ఏఐ నుంచి మరో ఆవిష్కరణ

చాట్‌జీపీటీని ప్రపంచానికి పరిచయం చేసిన ఓపెన్‌ఏఐ సంస్థ చాట్ బాట్ సేవలతో సంచలనం సృష్టించింది. కృత్రిమ మేధ సేవల్ని మరింత మెరుగ్గా అందించేందుకు తాజాగా ఏఐ ఏజెంట్ సదుపాయాన్ని తీసుకొచ్చింది. మనుషులకు వర్చువల్ సహోద్యోగులుగా మారే ఏఐ ఏజెంట్ సేవల్ని కొన్ని దేశాల్లో అందుబాటులోకి తెచ్చింది. ఈ విషయాన్ని కంపెనీ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. యూజర్లు ఇచ్చే ప్రాంప్ట్ ఆధారంగా ఆన్‌లైన్‌లో ఆటోమెటిక్‌గా పనులు నిర్వహించే సామర్థ్యంతో ఈ ఏఐ ఏజెంట్ పనిచేస్తుంది. ఇప్పటికే అమెరికాలో చాట్‌జీపీటీ ప్రో యూజర్లకు మాత్రమే ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. తాజాగా భారత్ సహ ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా, యూకేలోనూ సేవల్ని యాక్సెస్ చేసే సదుపాయం కల్పించింది. అయితే ప్రస్తుతం ఐరోపా దేశాల్లో ఈ సేవలు అందుబాటులోకి తీసుకురాలేదని త్వరలోనే తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఓపెన్‌ఏఐ తెలిపింది. సంక్లిష్టమైన ఆన్‌లైన్ టాస్కులు ఆటోమెటిక్‌గా నిర్వహించగలిగే సామర్థ్యంతో రూపొందించిన ప్రత్యేక ఏఐ మోడల్ ఇది. ఆపరేటర్ కంప్యూటర్– యూజింగ్ ఏజెంట్ ఆధారంగా ఈ ఏఐ ఏజెంట్ పనులు నిర్వర్తిస్తుంది. జీపీటీ– 4, 3 మోడల్‌లోని అధునాతన నైపుణ్యాలు కలిగి ఉంటుంది. ఓ ప్రత్యేక బ్రౌజర్‌లో ఈ ఏఐ ఏజెంట్ పనిచేస్తుంది. యూజర్లు ఇతర కార్యకలాపాలపై దృష్టిసారించేటప్పుడు స్వతంత్రంగా పనులు నిర్వర్తించగల



సామర్థ్యం ఉండటం విశేషం. టెక్స్ట్, ఇమేజ్ తరహా ఇన్‌పుట్‌లను స్వీకరిస్తుంది. లోపాల్ని పరిష్కరించడం, ఊహించని సవాళ్లకు అనుగుణంగా పనులు నిర్వహించడం, ఉత్పాదకతను పెంచేందుకు ఈ ఏజెంట్ సాయం చేస్తుంది. ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ చేసే పనిని ఈ ఏఐ ఏజెంట్లు పూర్తి చేయగలవని ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ ఓ సందర్భంలో వెల్లడించారు. అయితే, ఈ ఏజెంట్లు తమకు కేటాయించిన పనిని మాత్రమే పూర్తి చేయగలవన్నారు. గొప్ప ఆలోచనలతో ముందుకురాలేవని చెప్పారు. ఈ క్రమంలో మానవ ప్రమేయం అవసరం ఉంటుందని చెప్పారు. దీర్ఘకాలంలో విజ్ఞానానికి సంబంధించిన అన్నిరంగాల్లో ఈ ఏఐ ఏజెంట్లు చొచ్చుకొస్తాయని శామ్ ఆల్ట్‌మన్ తెలిపారు.




## కొత్త ఏడాదిలో లక్ష కోట్లపైనే ఎఫ్‌పీఐ విక్రయాలు.. కారణమేంటి?

దేశీయ స్టాక్ మార్కెట్‌ను గత కొన్నాళ్లుగా వరుస నష్టాలు వెంటాడుతున్నాయి. మధ్యలో లాభాల్లోకి వచ్చినా.. మెజారిటీ సెషన్లలో నష్టాల పరంపర కొనసాగుతోంది. దీనికి కారణమేంటని అడిగితే ఠక్కున చెప్పే మాట.. విదేశీ సంస్థాగత మదుపర్ల విక్రయాలు. కొత్త ఏడాదిలో ఇప్పటికే రూ.1 లక్ష కోట్లపైనే నిధులను వీరు ఉపసంహరించుకున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. గతేడాది డిసెంబర్‌లో దేశీయ ఈక్విటీ మార్కెట్‌లో రూ.15,446 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేసిన ఎఫ్‌పీఐలు.. ఈ ఏడాది జనవరిలో రూ.78,027 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఫిబ్రవరి నెలలో ఇప్పటి వరకు రూ.23,710 కోట్ల విలువైన షేర్ల విక్రయాలు జరిపారు. మొత్తంగా రూ.1.01 లక్షల కోట్ల విలువైన షేర్లను విక్రయించినట్లు నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ వెల్లడించింది. గత వారం ఈ అమ్మకాల (ఫిబ్రవరి 17 నుంచి 21 మధ్య) విలువ రూ.2437.04 కోట్లుగా ఉండగా.. అంతకు ముందు వారం ఈ మొత్తం రూ.13,930.48 కోట్లుగా ఉంది. గత వారం ఎఫ్‌పీఐల అమ్మకాలు తగ్గడం వెనుక ఎయిర్‌టెల్ బ్లాక్ డీల్ కారణమని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. విదేశీ మదుపర్లు తరలిపోవడానికి వివిధ కారణాలు ఉన్నాయి. భౌగోళిక అనిశ్చిత పరిస్థితులు, అమెరికాలో బాండ్ రాబడులు పెరగడం వంటివి కారణాలుగా మార్కెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ మరోసారి అధికార పగ్గాలు చేపట్టిన నేపథ్యంలో అక్కడి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయగలరన్న విశ్వాసం కూడా నెలకొనడం భారత్ వంటి అభివృద్ధి చెందిన మార్కెట్ల నుంచి ఎఫ్‌పీఐలు తరలిపోవడానికి ప్రధాన కారణమని అంచనా వేస్తున్నారు. ఒకసారి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ స్థిరత్వం కనిపిస్తేనే ఎఫ్‌పీఐల పునరాగమనం సాధ్యమవుతుందని అనలిస్టులు చెబుతున్నారు. అప్పటి వరకు స్టాక్ మార్కెట్‌ల నుంచి నిధులు ప్రవాహం కొనసాగే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.

## ఐపీఓ క్యాలెండర్.. 2 సబ్‌స్క్రిప్షన్లు, 5 లిస్టింగ్‌లు

దలాల్ స్ట్రీట్‌లో వచ్చే వారం కూడా ఐపీఓల సందడి కొనసాగనుంది. ఇప్పటికే మార్కెట్ నుంచి నిధులు సమీకరణ పూర్తిచేసుకున్న సంస్థలు.. వచ్చే వారం నుంచి స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ కానున్నాయి. మొత్తంగా ఐదు కంపెనీలు ఈ జాబితాలో ఉన్నాయి.

### న్యూక్లియస్ ఆఫీస్ సొల్యూషన్

కో– వర్కింగ్, ఆఫీసు స్థలాలను అద్దెకిచ్చే సంస్థ న్యూక్లియస్ ఆఫీస్ సొల్యూషన్ పబ్లిక్ ఇష్యూకి వస్తోంది. ఎస్ఎంఈ విభాగం నుంచి వస్తున్న ఈ ఐపీఓ స్టాక్ మార్కెట్ నుంచి రూ.31.70 కోట్ల నిధులను సమీకరించబోతోంది. పూర్తిగా తాజా షేర్ల జారీ ద్వారా ఇష్యూ నిర్వహించనున్నారు. ధరల శ్రేణి రూ.234 గా కంపెనీ నిర్ణయించింది. ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ ఫిబ్రవరి 24న ప్రారంభమై 27తో ముగుస్తుంది.

### శ్రీనాథ్ పేపర్

పేపర్ ఆధారిత ఉత్పత్తులను తయారీ చేసే సంస్థల్లో ఒకటైన శ్రీనాథ్ పేపర్ పబ్లిక్ ఇష్యూకి వస్తోంది. ఎస్ఎంఈ విభాగం నుంచి వస్తున్న ఈ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ ఫిబ్రవరి 25న ప్రారంభమై 28న ముగుస్తుంది. ఐపీఓ పూర్తి తాజా షేర్ల జారీ ద్వారా జరగనుంది. రూ.23.36 కోట్ల నిధులను




సమీకరించాలనే ఉద్దేశంతో కంపెనీ ఐపీఓకు వస్తోంది. ఐపీఓ ధరల శ్రేణిని కంపెనీ రూ.44 గా నిర్ణయించింది.

### లిస్టింగ్‌లు ఇవే..

ఈ వారం కూడా సబ్‌స్క్రిప్షన్ల కంటే స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ అయ్యే కంపెనీల జాబితానే ఎక్కువగా ఉంది. మెయిన్‌బోర్డ్ నుంచి వచ్చిన క్వాలిటీ పవర్ ఫిబ్రవరి 24న స్టాక్ మార్కెట్లో లిస్ట్ కానుంది. ఎస్ఎంఈ విభాగం నుంచి రాయలార్క్ ఎలక్ట్రోడ్స్ (ఫిబ్రవరి 24), తేజస్ కార్గో (ఫిబ్రవరి 24), స్వస్త్ ఫుడ్‌టెక్ (ఫిబ్రవరి 28), హెచ్‌పీ టెలికాం ఇండియా (ఫిబ్రవరి 28)న దలాల్ స్ట్రీట్‌లో ఎంట్రీ ఇవ్వనున్నాయి.

# చిరకాల ప్రత్యర్థితో పోరు..

## ఈసారి ఆ లెక్క సరి చేస్తారా..?

ఛాంపియన్స్ ట్రోఫీలో అన్ని మ్యాచ్‌లది ఒక లెక్క.. ఆ ఒక్క మ్యాచ్‌ది మరో లెక్క. ఆ జట్లు తలపడుతుంటే.. ఆ దేశాల నుంచే కాదు, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది అభిమానులు టీవీల ముందుకు చేరిపోతారు. వేదిక ఏదైనా సరే.. ఆ జట్ల మధ్య పోరు హైఓల్టేజ్ మ్యాచ్‌గా మారుతుంది. ఇప్పటికే అర్థమై ఉంటుంది. అది చిరకాల ప్రత్యర్థులైన భారత్-పాకిస్థాన్ మధ్య మ్యాచ్ అని. ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా దాయాది జట్లు ఆదివారం తలపడుతున్నాయి. మరి గత ఫైనల్ ఓటమికి భారత్ ప్రతీకారం తీర్చుకుంటుందా?




ఇక డిఫెండింగ్ ఛాంపియన్ పాక్ ఈ ట్రోఫీని ఓటమితో ప్రారంభించగా.. బంగ్లాపై ఘన విజయంతో భారత్ రెట్టించిన ఆత్మ విశ్వాసంతో బరిలోకి దిగుతోంది. ఫకర్ జమాన్ దూరం కావడం పాక్ జట్టుకు పెద్ద లోటే. స్టార్ బ్యాటర్ బాబర్ అజామ్ ఫామ్ లేమి కూడా వారిని ఇబ్బంది పెట్టే అంశమే. మరోవైపు బుమ్రా లేకపోయినా.. టీమ్‌ఇండియా పేస్ దళాన్ని తొలి మ్యాచ్‌లో అద్భుతంగా షమీ ఐదు వికెట్ల ప్రదర్శనతో ముందుకు నడిపించాడు. అతడికి హర్షిత్ రాణా తోడయ్యాడు. స్పిన్నర్లు కూడా తమవంతు ప్రాత్ర పోషించారు. మరి వీరు పాకిస్థాన్‌పై ఎలాంటి ప్రదర్శన చేస్తారో చూడాలి. ఇక దూకుడుగా ఆడుతున్న రోహిత్, శతక వీరుడు గిల్ మరోసారి చెలరేగితే.. టీమ్‌ఇండియాకు భారీ పరుగులు ఖాయమే. పాకిస్థాన్‌పై గొప్ప ఇన్నింగ్స్‌లు ఆడిన కోహ్లీ.. తన మునుపటి ఫామ్‌ను అందుకొని రాణిస్తే.. భారత్‌కు తిరుగుండదు.

### వారికి చావో రేవో..

అయితే.. తొలి మ్యాచ్‌లో ఓటమి చవిచూసిన పాకిస్థాన్‌కు భారత్‌తో మ్యాచ్ అత్యంత కీలకం. ఈ మ్యాచ్‌లో ఓడితే అంతే.. ఆ జట్టు టోర్నీ నుంచి ఇంటి ముఖం పట్టాల్సిందే. దీంతో ఆ జట్టును తక్కువగా అంచనా వేయడానికి వీల్లేదు. దాయాదుల పోరు అంటే ఇరుజట్ల ఆటగాళ్లు ప్రాణంపెట్టి ఆడతారన్న విషయం తెలిసిందే. ఈ ఆసక్తికరమైన పోరు నేపథ్యంలో రెండు జట్లు ఛాంపియన్స్ ట్రోఫీలో ఎన్నిసార్లు తలపడ్డాయి.. ఫలితాలు ఎలా ఉన్నాయంటే..? ఇప్పటివరకూ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్, పాకిస్థాన్ జట్లు ఐదుసార్లు తలపడ్డాయి. ఇందులో పాక్‌దే పైచేయి అని చెప్పొచ్చు. ఎందుకంటే మూడు సార్లు పాకిస్థాన్ నెగ్గగా.. రెండుసార్లు భారత్ విజయం సాధించింది. 2004, 2009, 2013లో ఒక్కోసారి ఇరు జట్లు తలపడగా.. చివరిసారిగా జరిగిన 2017 ఛాంపియన్స్ ట్రోఫీలో దాయాది దేశాలు రెండుసార్లు తలపడటం విశేషం. ఈ రెండు జట్లు ఫైనల్‌కు చేరాయి. 2004 ఛాంపియన్స్ ట్రోఫీలో చిరకాల ప్రత్యర్థులు తొలిసారి తలపడ్డారు. గ్రూప్ సీలో ఉన్న ఈ రెండు జట్ల మధ్య సెప్టెంబర్ 19న ఎడ్జ్‌బాస్టన్ వేదికగా మ్యాచ్ జరిగింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమ్‌ఇండియా 200 పరుగులు చేయగా.. పాకిస్థాన్ మూడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. 2013లో గ్రూప్ బీలో భాగంగా లీగ్ స్టేజ్ చివర్లో జూన్ 15న రెండు జట్లు తలపడ్డాయి. ఈసారి ఇండియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. వాతావరణం అనుకూలించకపోవడంతో 40 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో పాక్‌ను 165 పరుగులకు భారత్ కట్టడి చేసింది. ఆ తర్వాత కూడా వర్షం అంతరాయం కలిగించడంతో టీమ్‌ఇండియా లక్ష్యాన్ని 22 ఓవర్లకు 102 పరుగులకు కుదించారు. 19.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి పాక్‌పై తొలి విజయాన్ని భారత్ నమోదు చేసింది. రెండు వికెట్లు పడగొట్టిన భువనేశ్వర్ కుమార్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. 2017 ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ స్టేజ్‌లో పాకిస్థాన్‌పై ఘన విజయాన్ని భారత్ నమోదు చేసింది. గ్రూప్ బీలో భాగంగా జూన్ 4న ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఈ మ్యాచ్ జరిగింది. వర్షం కారణంగా మ్యాచ్‌ను 48 ఓవర్లకు కుదించగా.. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ మూడు వికెట్ల నష్టానికి 319 పరుగులు చేసింది. ఆ తర్వాత పాకిస్థాన్‌కు 41 ఓవర్లలో 289 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. అయితే.. పాక్ 33.4 ఓవర్లలో 164 పరుగులే చేసింది. డక్‌వర్త్ పద్ధతిలో టీమ్‌ఇండియా విజేతగా నిలిచింది. యువరాజ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. 2017 ఫైనల్‌కు చేరిన భారత్.. తిరిగి పాకిస్థాన్‌తోనే తలపడింది. జూన్ 18న లండన్‌లోని ఓవల్ మైదానం వేదికగా మ్యాచ్ జరగ్గా.. తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ నిర్ణీత 50 ఓవర్లలో టీమ్‌ఇండియా ముందు 339 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన భారత్.. ఘోరంగా విఫలమై 158 పరుగులకే ఆలౌట్ అయ్యింది. దీంతో తొలిసారి పాకిస్థాన్ ఛాంపియన్స్ ట్రోఫీని ముద్దాడింది.

### ఓటమికి బదులు తీర్చుకొనే అవకాశం

ఆనాటి ఫైనల్‌లో ఘోర ఓటమికి బదులు తీర్చుకొనే అవకాశం టీమ్‌ఇండియాకు వచ్చింది. గత వన్డే ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌ను చిత్తుగా ఓడించిన నేపథ్యంలో.. మరోసారి ఆ జట్టును ఓడించి సత్తా చాటాలని ప్రతీ భారత అభిమాని కోరుకుంటున్నాడు. దుబాయ్ వేదికగా జరిగే ఈ మ్యాచ్‌లో విజయం సాధించి ఇరు జట్ల మధ్య ఫలితాల లెక్కను 3-3తో సరిచేయాలని ఆకాంక్షిస్తున్నారు. పలువురు సీనియర్లకు ఇదే చివరి ట్రోఫీ అని భావిస్తున్న తరుణంలో దాయాదిపై చెలరేగి ఆడి.. చిరస్మరణీయ విజయాన్ని నమోదు చేసి కెరీర్‌కు ముగింపు పలకాలని కోరుతున్నారు.



# కంగారుల్లో 'జోష్'

## 352 టార్గెట్ ఉఫ్..

**లాహోర్:** ఛాంపియన్స్ ట్రోఫీలో ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లిష్ జట్టు 8 వికెట్ల నష్టానికి 351 పరుగులు చేసింది. టోర్నీ చరిత్రలో ఇదే అత్యధిక స్కోరు కాగా.. ఈ కొండంత లక్ష్యాన్ని కంగారులు 5 వికెట్లు కోల్పోయి 15 బంతులు మిగిలుండగానే ఛేదించారు. మిడిల్ ఆర్డర్ బ్యాటర్ జోష్ ఇంగ్లిస్ (120, 86 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లు) శతక్కొట్టాడు. అలెక్స్ కేరీ (69), మాథ్యూ షార్ట్ (63) అర్ధ శతకాలు బాదారు. లబుషేన్ (47) కూడా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ట్రావిస్ హెడ్ (6), స్టీవ్ స్మిత్ (5) విఫలమవడంతో ఆసీస్ 27 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ క్రమంలో షార్ట్, లబుషేన్ మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడారు. వీరిద్దరూ స్వల్ప వ్యవధిలో పెవిలియన్ చేరగా.. ఇంగ్లిస్, కేరీ బాధ్యత తీసుకుని జట్టును విజయం దిశగా నడిపించారు. ముఖ్యంగా జోష్ ఇంగ్లిస్ మంచి షాట్లు ఆడుతూ ఆస్ట్రేలియా జట్టులో జోష్ నింపి చరిత్రాత్మక విజయం అందించాడు. గ్లెన్ మ్యాక్స్‌వెల్ (32, 15 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) దూకుడుగా ఆడాడు. తొలుత ఇంగ్లాండ్ బ్యాటర్లలో ఓపెనర్ బెన్ డకెట్ (165, 143 బంతుల్లో 17 ఫోర్లు, 3 సిక్స్‌లు) భారీ శతకంతో విరుచుకుపడ్డాడు. జో రూట్ (68, 78 బంతుల్లో 4 ఫోర్లు) రాణించాడు. ఫిల్ సాల్ట్ (10), జేమీ స్మిత్ (15) త్వరగానే పెవిలియన్ చేరడంతో ఇంగ్లాండ్ 43 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో రూట్‌తో కలిసి డకెట్ ఇన్నింగ్స్‌ను నడిపించాడు. ఈ జోడీ మూడో వికెట్‌కు 158 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. 95 బంతుల్లో శతకం బాదిన డకెట్.. మరో 39 బంతుల్లో 150 పరుగుల మార్కు అందుకున్నాడు. జోస్ బట్లర్ (23), లివింగ్‌స్టన్ (14) పరుగులు చేయగా.. హ్యారీ బ్రూక్ (3) నిరాశపర్చాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో డ్వారిషూస్ 3, ఆడమ్ జంపా 2, లబుషేన్ 2, మ్యాక్స్‌వెల్ ఒక వికెట్ పడగొట్టారు.

# భారత్‌ను ఇబ్బంది పెట్టే స్పిన్నర్ పాక్‌లో లేడు : మంజ్రేకర్



గత ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌లో భారత్‌ను పాక్ ఓడించి విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరోసారి ఇరు జట్లు తలపడేందుకు సిద్ధమవుతున్నాయి. ఆదివారం దుబాయ్ వేదికగా దాయాదుల పోరు జరగనుంది. ఇప్పటికే తొలి మ్యాచ్‌లో ఓడిన పాక్‌కు ఈ మ్యాచ్ అత్యంత కీలకం. భారత్ కూడా వరుసగా రెండో విజయం సాధించి సెమీస్ బెర్తును ఖాయం చేసుకోవాలని భావిస్తోంది. జట్టుపరంగా పాక్‌తో పోలిస్తే భారత్ చాలా బలంగా ఉందని మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ తెలిపాడు. పాకిస్థాన్‌లో కనీసం ఒక్క సరైన స్పిన్నర్ లేడని వ్యాఖ్యానించాడు. "భారత్ జట్టుకు పాకిస్థాన్ ఏ స్థాయిలోనూ దగ్గరగా లేదు. ఇటీవల ఐసీసీ ట్రోఫీల్లో పాక్‌పై టీమ్‌ఇండియా ఆధిపత్యం ప్రదర్శించింది. గతంతో పోలిస్తే ఇప్పుడు పాక్ మరింత బలహీనంగా ఉంది. కీలకమైన పోరులో మెరిసేందుకూ అక్కడేమీ లేదు. ఇరుదేశాల క్రికెట్ అభిమానులను అడిగితే కచ్చితంగా దాయాదుల పోరే అత్యుత్తమమని చెబుతారు. కానీ, క్వాలిటీపరంగా ఇంగ్లండ్ - ఆస్ట్రేలియా మధ్య మ్యాచ్ ఇంకాస్త బెటర్. కానీ, భారత్ - పాక్ మ్యాచ్ కోసమే చాలామంది ఎదురుచూస్తుంటారు. క్రికెట్ ఫ్యాన్స్‌కు సండే ఫీవర్ రావడం ఖాయం" అని మంజ్రేకర్ తెలిపాడు.

### అబ్రార్ ఒక్కడే స్పెషలిస్ట్

"పాకిస్థాన్ జట్టులో స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా అబ్రార్ మాత్రమే ఉన్నాడు. దుబాయ్ పిచ్‌పై నెట్టుకురావడం కష్టమే. సల్మాన్ అఘా లేదా ఖుష్దిల్ షా కూడా స్పిన్ వేయగలరు. కానీ, భారత బ్యాటర్లను ఇబ్బందిపెట్టేంత కాదనేది నా అభిప్రాయం. పేస్ ప్రభావం కూడా ప్రారంభంలోనే ఉంటుంది తప్ప.. మ్యాచ్ ఆసాంతం ప్రభావం చూపించదు. ఈవిషయంలో టీమ్‌ఇండియా మెరుగైన పరిస్థితుల్లోనే ఉంది" అని మంజ్రేకర్ వెల్లడించాడు.

# అతడు.. పాక్‌పై 60 బంతుల్లోనే సెంచరీ చేయగలడు : యువరాజ్ సింగ్

"కొద్దిసేపు సంయమనం పాటిస్తే పాకిస్థాన్‌పై భారత కెప్టెన్ రోహిత్ శర్మ సెంచరీ చేయగలడు. అదీనూ కేవలం 60 బంతుల్లో సాధిస్తాడు" అని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ వ్యాఖ్యానించాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో ఆదివారం భారత్ - పాకిస్థాన్ జట్ల మధ్య దుబాయ్ వేదికగా మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో భారత కెప్టెన్ రోహిత్ దూకుడుగా ఆడిన సంగతి తెలిసిందే. మరోసారి అదే ప్రదర్శన పునరావృతం చేయాలని రోహిత్‌కు యువీ సూచించాడు. "రోహిత్ శర్మ తన ఫామ్‌ను కొనసాగిస్తే కేవలం 60 బంతుల్లోనే సెంచరీ బాదేస్తాడు. అతడి ఆటతీరు అలా ఉంటుంది. ఒక్కసారి కుదురుకున్నాడంటే.. కేవలం ఫోర్లే కాదు సిక్స్‌లతోనే పరుగులు రాబట్టేస్తాడు. షార్ట్ పిచ్ బంతులను ఆడటంలో అత్యుత్తమం. అలాగే 145-150 కి.మీ. వేగంతో వచ్చే బంతినీ అలవోకగా ఆడేస్తాడు. చాలా తేలికగా హుక్ చేసి బౌండరీగా మారుస్తాడు. ఒంటిచేత్తో మ్యాచ్‌ను గెలిపించే ప్లేయర్" అని యువీ వెల్లడించాడు. "భారత కెప్టెన్ రోహిత్, సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి ఫామ్‌తో సంబంధమే లేదు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో మరీ ముఖ్యంగా వన్డేల్లో వారిద్దరూ మ్యాచ్ విన్నర్లు. రోహిత్ ఇబ్బందిపడుతూనే పరుగులు రాబడుతున్నాడు. అదే కాస్త కుదురుకుంటే ప్రత్యర్థికి మరింత ప్రమాదమే" అని యువీ తెలిపాడు.

### ఆ విషయంలో మరో మాట లేదు : ఇంజమామ్

"ప్రస్తుతం భారత జట్టులోని ప్రతి క్రికెటరూ అద్భుతమైన ప్లేయర్లనడంలో అనుమానమే లేదు. అందులోనూ విరాట్, రోహిత్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. జట్టు విజయాల్లో గత రెండు దశాబ్దాలుగా ప్రభావం చూపిస్తున్నారు. ఒకవేళ వారిద్దరూ త్వరగా ఔటయ్యారంటే భారత డ్రెస్సింగ్ రూమ్ పరిస్థితి ఇబ్బందిగా ఉంటుంది. అలాగని మిగతా ప్లేయర్లు సరిగ్గా ఆడరని కాదు. పాకిస్థాన్ బ్యాటర్ బాబర్ అజామ్ ఔటైనా మా జట్టులో ఇలాంటి పరిస్థితే ఉంటుంది. ప్రత్యర్థి బౌలర్లకు అప్పుడు మరింత ఉత్సాహం వస్తుంది. రోహిత్, విరాట్‌ను త్వరగా ఔట్ చేయగలిగితేనే పాక్‌కు అడ్వాంటేజ్" అని పాకిస్థాన్ మాజీ కెప్టెన్ ఇంజమామ్ ఉల్ హక్ వ్యాఖ్యానించాడు.





## ఆస్ట్రేలియా-ఇంగ్లండ్ మ్యాచ్‌లో 'జనగణమన'

ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా నేడు లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ మ్యాచ్ జరుగుతోంది. ఆసీస్ టాస్ గెలిచి బౌలింగ్‌ఎంచుకుంది. అయితే, మ్యాచ్ ప్రారంభానికి ముందు ఆస్ట్రేలియా జాతీయ గీతానికి బదులు పొరపాటున భారత జాతీయ గీతాన్ని కొన్ని సెకన్లపాటు ప్లే చేశారు. దీంతో ఆసీస్ ప్లేయర్లు, స్టేడియంలో ఉన్న అభిమానులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. దీంతో వెంటనే గడాఫీ స్టేడియం నిర్వాహకులు అప్రమత్తమైన జనగణమనను ఆపేశారు. తర్వాత ఆస్ట్రేలియా జాతీయ గీతాన్ని ప్లే చేశారు. ఈ ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యమిస్తోన్న సంగతి తెలిసిందే. అయితే, భద్రతా కారణాల దృష్ట్యా టీమ్‌ఇండియాను పాక్‌కు పంపడానికి భారత్ నిరాకరించింది. దీంతో భారత్ ఆడే మ్యాచ్‌లను యూఏఈలోని దుబాయ్‌లో నిర్వహించేలా షెడ్యూల్ రూపొందించారు.

# భారత్‌తో కీలక మ్యాచ్

## 'స్పెషల్ కోచ్'ను నియమించుకున్న పాకిస్థాన్

ఛాంపియన్స్ ట్రోఫీలో కీలక సమరానికి రంగం సిద్ధమైంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది. ఆదివారం (ఫిబ్రవరి 23)న దుబాయ్ వేదికగా ఈ హైఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. బంగ్లాదేశ్‌ను ఓడించి జోరుమీదున్న టీమ్‌ఇండియా.. రేపు జరగబోయే మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను మట్టికరిపించి 2017 ఫైనల్ ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలనే పట్టుదలతో ఉంది. అయితే, ఈ మ్యాచ్ పాకిస్థాన్‌కు చావోరేవో లాంటిది. న్యూజిలాండ్ చేతిలో పరాజయం చవిచూసిన పాక్.. మిగిలిన రెండు మ్యాచ్‌లు (భారత్‌తో, బంగ్లాదేశ్‌తో) గెలిస్తేనే సెమీస్ చేరే అవకాశముంటుంది. టీమ్‌ఇండియాతో జరిగే మ్యాచ్‌లో పాకిస్థాన్ ఓడితే ఆ జట్టు సెమీస్ చేరదు. దీంతో భారత్‌తో జరిగే మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి సెమీస్ రేసులో ఉండాలని పాకిస్థాన్ భావిస్తోంది. ఈ క్రమంలోనే టీమ్‌ఇండియాతో మ్యాచ్ కోసం 'స్పెషల్ కోచ్'ను నియమించుకుంది. ప్రస్తుతం తాత్కాలిక హెడ్ కోచ్‌గా ఉన్న సెలక్టర్ అకిబ్ జావేద్ టీమ్‌ఇండియాతో మ్యాచ్ కోసం జట్టును సిద్ధం చేయడంలో సహకరించేందుకు మాజీ సహచరుడు ముదస్సర్ నాజర్ సహాయాన్ని తీసుకుంటున్నాడు. ముదస్సర్‌కు యూఏఈ పరిస్థితులపై మంచి అవగాహన ఉంది. అతను కొన్నాళ్లుగా దుబాయ్ ఉంటూ ఐసీసీ గ్లోబల్ అకాడమీలో పనిచేస్తున్నాడు. అకిబ్ జావేద్ విజ్ఞప్తి మేరకు ముదస్సర్ శుక్రవారం పాకిస్థాన్ జట్టుతో కలిశాడు. నెట్ సెషన్స్‌లో పా ల్గొని ఆటగాళ్లకు సూచనలి స్తున్నాడు. బ్యాటింగ్ ఆల్‌రౌండర్ అయిన నాజర్ (1993-2001) మధ్య పలుమార్లు పాక్ జట్టుకు కోచ్‌గా పనిచేశాడు. తర్వాత కెన్యా, యూఏఈ టీమ్‌లకు కూడా కోచ్‌గా వ్యవహరించాడు. కుడిచేతి వాటం బ్యాటర్ అయిన ముదస్సర్ 76 టెస్టులు ఆడి 4,114 పరుగులు, 122 వన్డేల్లో 2,653 పరుగులు చేశాడు.



# 'సంక్రాంతికి వస్తున్నాం'.. ట్విస్ట్ ఇచ్చిన టీమ్



'సంక్రాంతికి వస్తున్నాం'తో ఈ పండుగకు ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకున్నారు అగ్ర కథానాయకుడు వెంకటేశ్. ఆయన హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం పండుగ కానుకగా విడుదలై బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ చిత్రం ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని సినీప్రియులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో జీ తెలుగు నేడు ఆసక్తికర ప్రకటన చేసింది. మార్చి 1న సాయంత్రం ఆరు గంటలకు టెలివిజన్ ప్రీమియర్‌గా ఈ సినిమా ప్రసారం కానుందని తెలిపింది. సాధారణంగా ఏదైనా సినిమా థియేటర్లలో విడుదలయ్యాక కొన్ని వారాలకు ఓటీటీలోకి అడుగుపెడుతుంది. ఈక్రమంలోనే 'సంక్రాంతికి వస్తున్నాం' కూడా అదే ట్రెండ్‌ను ఫాలో అవుతుందని సినీప్రియులు భావించారు. జీ తెలుగు నుంచి ఈ సినిమా గురించి ప్రకటన వచ్చినప్పటికీ దానికి ఇంకా సమయం ఉంటుందని.. ముందు ఓటీటీలోనే వస్తుందని అందరూ అనుకున్నారు. అయితే సినీప్రియుల అంచనాలను తారుమారు చేస్తూ తాజాగా టెలివిజన్ ప్రీమియర్‌కు సంబంధించిన ప్రకటన వెలువడటంపై అందరూ ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం' కొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుట్టిందని మాట్లాడుకుంటున్నారు. మరోవైపు, దీనికి సంబంధించిన ఓటీటీ రిలీజ్ డేట్ మాత్రం ఇంకా బయటకు రాలేదు.

# నాగచైతన్య - శోభిత దంపతుల మంచి మనసు

నటుడు నాగచైతన్య, నటి శోభితా ధూళిపాళ్ల దంపతులు తమ మంచి మనసు చాటుకున్నారు. క్యాన్సర్‌తో పోరాటం చేస్తోన్న చిన్నారులను కలిసి మాట్లాడారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని సెయింట్ జూడ్ ఇండియా చైల్డ్ కేర్‌ను శనివారం ఈ దంపతులు సందర్శించారు. ఆ సెంటర్‌లో ఉంటోన్న పలువురు చిన్నారులతో మాట్లాడారు. వారితో సరదాగా గడిపారు. వారికి ధైర్యం చెప్పారు. కేర్ సెంటర్ సిబ్బందితోనూ వారు మాట్లాడారు. పిల్లల ఆరోగ్యం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారితో ఫొటోలు దిగారు. దీనికి సంబంధించిన ఫొటోలు తాజాగా నెట్టింట వైరల్‌గా మారాయి. కొత్త జంట మంచి మనసును నెటిజన్లు మెచ్చుకుంటున్నారు. సినిమాల విషయానికి వస్తే.. నాగచైతన్య ఇటీవల 'తండేల్' విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే.






# ఆకట్టుకుంటున్న 'అనగనగా' టీజర్

సుమంత్ కీలక పాత్రలో సన్నీ కుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'అనగనగా'. కాజల్ చౌదరి కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ తెలుగు సంవత్సరాది కానుకగా ప్రేక్షకులను అలరించనుంది. తెలుగు ఓటీటీ వేదిక ఈటీవీ విన్‌లో ఉగాది సందర్భంగా స్ట్రీమింగ్ కానుంది. కథానాయకుడు దుల్కర్ సల్మాన్ శనివారం చిత్ర టీజర్ విడుదల చేశారు. సుమంత్ ఇందులో ఉపాధ్యాయుడిగా కనిపించనున్నారు. నేటి విద్యా వ్యవస్థలోని లోపాలను ఎత్తి చూపడమే కాదు, చిన్నారులకు ఏ విధంగా పాఠాలు బోధిస్తే, అర్థమవుతుందో చెప్పే ప్రయత్నం చేసినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. 'నోటితో విసిరి.. చేతులతో ఏరుకునేది ఏంటి' అంటూ సుమంత్ సంధించిన పొడుపు కథ ఆసక్తికరంగా ఉంది.



## 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' రెండో ఎడిషన్

# పుస్తకాన్ని ఆవిష్కరించిన చిరంజీవి

ప్రపంచ సినిమాలపై తనదైన ముద్ర వేసిన దర్శకుల్లో ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ ఒకరు. సస్పెన్స్ థ్రిల్లర్స్ తీసే దర్శక రచయితలకు ఆయన సినిమాలు స్ఫూర్తి. ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ 125వ జయంతి, ఆయన తొలి సినిమా విడుదలై వందేళ్లు పూర్తయిన సందర్భంగా హిచ్‌కాక్ సినీ జీవితంపై 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' పేరుతో విడుదలైన రెండో ఎడిషన్ పుస్తకాన్ని అగ్రకథానాయకుడు చిరంజీవి ఆవిష్కరించారు



# 'ఛావా'పై మోదీ ప్రశంసలు..

## విక్కీ కౌశల్ ఆనందం

ముంబయి: విక్కీకౌశల్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఛావా'పై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. దీనిపై తాజాగా విక్కీ కౌశల్ ఆనందం వ్యక్తంచేశారు. తమ చిత్రాన్ని ప్రశంసించిన ప్రధానికి ధన్యవాదాలు చెప్పారు. సంతోషంతో మాటలు రావడం లేదని తెలుపుతూ ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. "ఒక చారిత్రక గౌరవం. గౌరవనీయులైన ప్రధాని నరేంద్రమోదీ ఛావాను ప్రశంసించడం, ఛత్రపతి శంభాజీ మహరాజ్ త్యాగాన్ని కీర్తించడం గర్వించదగిన గొప్ప క్షణం" అని పేర్కొన్నారు. 98వ అఖిల భారత మరాఠీ సాహిత్య సమ్మేళనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఛావా' చిత్రాన్ని ఉద్దేశించి మాట్లాడారు. "హిందీ సినిమాతో పాటు మరాఠీ చిత్రాల స్థాయిని పెంచడంలో మహారాష్ట్ర, ముంబయి కీలకపాత్ర పోషించింది. కొత్త సినిమా 'ఛావా' ప్రస్తుతం అంతటా ఆదరణ సొంతం చేసుకుంది. శివాజీ సావంత్ మరాఠీ నవల వల్లే ఈ శంభాజీ మహరాజ్ వీరత్వాన్ని చిత్ర రూపంలో పరిచయం చేయడం సాధ్యమైంది" అని అన్నారు. ఛత్రపతి శివాజీ మహరాజ్ కుమారుడు శంభాజీ మహరాజ్ జీవితాధారంగా రూపొందిన చిత్రమే 'ఛావా'. శంభాజీ మహరాజ్‌గా విక్కీ కౌశల్, ఆయన భార్య యేసుబాయి పాత్రలో రష్మిక నటించారు. శంభాజీ కథలో కీలకమైన ఔరంగజేబు పాత్రను అక్షయ్ ఖన్నా పోషించారు. ఫిబ్రవరి 14న సినిమా ప్రేక్షకుల ముందుకువచ్చి విశేష ఆదరణను సొంతం చేసుకుంది. విక్కీ కౌశల్ యాక్టింగ్‌కు సినీ ప్రముఖులు సైతం ఫిదా అవుతున్నారు. విక్కీ అద్భుతంగా నటించారంటూ ప్రశంసిస్తున్నారు. విడుదలైన తొలి వారంలో ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా రూ.300 కోట్లకు పైగా వసూలు చేసినట్లు విశ్లేషకుల అంచనా.

# ఇది నన్నెంతో బాధించింది

## - ఈడీ చర్యలపై మౌనం వీడిన శంకర్



కోలీవుడ్ ప్రముఖ దర్శకుడు శంకర్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. 'ఎంథిరన్' సినిమాకు సంబంధించి నమోదైన కాపీరైట్ ఉల్లంఘన కేసులో శంకర్‌కు చెందిన దాదాపు రూ.10 కోట్ల విలువైన మూడు స్థిరాస్తులను ఈడీ అటాచ్ చేయడంపై ఆయన మౌనం వీడారు. ఈడీ చర్యలపై ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. కోర్టు తీర్పును పక్కనపెట్టి ఈడీ ఇలాంటి చర్యలకు పాల్పడటం తనని ఎంతగానో బాధించిందని ఆయన పేర్కొన్నారు. "చెన్నై జోనల్ కార్యాలయం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తీసుకున్న చర్యలను ఉద్దేశించి పలు విషయాలను ప్రేక్షకుల దృష్టికి తీసుకురావాలనుకుంటున్నా. 'ఎంథిరన్' చిత్రానికి సంబంధించి నిరాధారమైన ఆరోపణలను ఆధారంగా చూపించి నాకు సంబంధించిన మూడు స్థిరాస్తులను తాత్కాలికంగా అటాచ్ చేశారు. ఈ చర్య న్యాయపరమైన వాస్తవాలను తప్పుదోవ పట్టించడమే కాకుండా చట్ట ప్రక్రియ దుర్వినియోగాన్ని సూచిస్తుంది. 'ఎంథిరన్' కాపీరైట్ కేసుకు సంబంధించి ఇప్పటికే హైకోర్టు క్షుణ్ణంగా విచారణ జరిపి తీర్పునిచ్చిన విషయాన్ని హైలైట్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సాక్ష్యాధారాలు, ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం 'ఎంథిరన్' చిత్రానికి సంబంధించిన అసలైన హక్కులు తనకే ఉన్నాయంటూ అరూర్ తమిళనాథన్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ కేసుపై ఇప్పటికే న్యాయస్థానం తీర్పునిచ్చినప్పటికీ, ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టీఐఐ) ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకొని ఈవిధంగా ఈడీ నా ఆస్తులను అటాచ్ చేసింది. కాపీరైట్ ఉల్లంఘన అనేది జరగలేదని న్యాయస్థానం ఇచ్చిన తీర్పును పక్కనపెట్టి ఇలా చర్యలు తీసుకోవడం నన్నెంతో బాధించింది" అని ఆయన పేర్కొన్నారు.



# 'కోర్ట్..' చూశాక లేచి చప్పట్లు కొడతారు : నాని



"అందమైన ప్రేమకథ.. బలమైన డ్రామా.. గొప్ప సందేశం.. అన్నీ ఉన్న చిత్రం 'కోర్ట్: ది స్టేట్ వర్సెస్ నోబడీ'. దీని విషయంలో నేను అందరికీ ఓ మాట ఇస్తున్నా. సినిమా పూర్తయ్యే సరికి థియేటర్లలో ఉన్న ప్రతి ఒక్కరూ కచ్చితంగా లేచి నిలబడి చప్పట్లు కొడతారని నమ్ముతున్నా" అన్నారు కథానాయకుడు నాని. ఆయన సమర్పణలో ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని రామ్ జగదీశ్ తెరకెక్కించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించారు. శివాజి, సాయికుమార్, హర్ష వర్ధన్, రోహిణి తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా మార్చి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం హైదరాబాద్‌లో ఫస్ట్ హియరింగ్ విత్ మీడియా పేరుతో ఓ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హీరో, చిత్ర సమర్పకుడు నాని మాట్లాడుతూ.. "ఈ సినిమాలో స్పృశించిన అంశం చాలా సున్నితమైనది. ఇలాంటి కథలు చెప్పేటప్పుడు చిన్న ఒత్తు, పొల్లు కూడా పక్కకు పోకూడదు. అందుకే దర్శకుడు జగదీశ్ దీనికోసం చాలా రీసెర్చ్ చేశాడు. ఈ చిత్రంలో ప్రత్యేకంగా ఫలానా వాళ్లు హీరో అని చెప్పడం చాలా కష్టం. నాకు ప్రియదర్శి చేసిన 'బలగం' చాలా ఇష్టం. కానీ, ఈ 'కోర్ట్..' తన కెరీర్‌లో అత్యుత్తమ చిత్రంగా 'బలగం'తో పోటీ పడుతుందని నమ్ముతున్నా. అలాగే హర్ష - శ్రీదేవి నటన.. వాళ్ల అందమైన ప్రేమకథ అందర్నీ ఆకట్టుకుంటుంది. ఈ సినిమా పూర్తయ్యే సరికి తప్పకుండా అందరికీ పోక్సో చట్టం గురించి ఓ అవగాహన వస్తుంది. ఇది తప్పకుండా పెద్ద బ్లాక్‌బస్టర్ అవ్వాలని కోరుకుంటున్నా" అన్నారు. "తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని వాస్తవ సంఘటనల్ని.. దాని తాలూకూ కేసుల్ని ఆధారం చేసుకుని ఫిక్షనల్‌గా ఈ చిత్ర కథను అల్లుకున్నాం. నాని నిర్మాణంలో చేయడం వల్ల ఇది మరింత ఎక్కువ మందికి చేరువ చేసే అవకాశం దొరికింది. పోక్సో చట్టానికి సంబంధించిన ఓ సున్నిత అంశాన్ని ఈ సినిమాలో చర్చించనున్నాం" అన్నారు దర్శకుడు రామ్ జగదీశ్. నటుడు ప్రియదర్శి మాట్లాడుతూ.. "నాకు కోర్టు రూం డ్రామా చిత్రాలంటే చాలా ఇష్టం. ఈ కథ విన్నప్పుడు అందరికీ స్ఫూర్తినిచ్చే సినిమా అవుతుందనిపించింది. దీన్ని చూశాక తప్పకుండా న్యాయ వ్యవస్థపైనా.. న్యాయవాదులపైనా గౌరవం రెట్టింపవుతుందని నమ్ముతున్నా" అన్నారు. ఈ కార్యక్రమంలో హర్ష్ రోషన్, దీప్తి గంటా, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.




# 'ఓదెల 2' టీజర్ వచ్చేసింది

తమన్నా ప్రధాన పాత్రధారిగా అశోక్‌తేజ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'ఓదెల 2'. హెబ్బా పటేల్, వశిష్ఠ ఎన్.సింహ కీలక పాత్రలు పోషిస్తున్నారు. సంపత్ నంది టీమ్ వర్క్స్‌తో కలిసి మధు క్రియేషన్స్ పతాకంపై డి.మధు నిర్మిస్తున్నారు. తాజాగా ఈసినిమా టీజర్‌ను చిత్రబృందం మహాకుంభమేళాలో విడుదల చేసింది. శివశక్తిగా తమన్నా నటన ప్రేక్షకులను ఆశ్చర్యపరిచేలా సాగింది. ఉత్కంఠ రేకెత్తించే సన్నివేశాలతో టీజర్ ఆద్యంతం అలరించేలా ఉంది. 2022లో విడుదలైన 'ఓదెల రైల్వే స్టేషన్' చిత్రానికి కొనసాగింపుగా ఈ చిత్రం రూపొందుతోన్న విషయం తెలిసిందే.

# ఆమెలా ఎవరినీ విమర్శించను..

## - కంగన సోదరి వ్యాఖ్యలను తిప్పికొట్టిన తాప్సీ

విమర్శలపై తనదైన శైలిలో స్పందించడంలో నటి తాప్సీ ఎప్పుడూ ముందుంటారు. గతంలో తనని ఉద్దేశించి తీవ్ర విమర్శలు చేసిన నటి కంగనా రనౌత్ సోదరి రంగోలీని ఉద్దేశించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడారు. అలాంటి కామెంట్స్‌ను తాను పెద్దగా పట్టించుకోనని అన్నారు. మన మాటలే మన వ్యక్తిత్వానికి అద్దం పడతాయని తెలిపారు. రంగోలీ మాట్లాడిన విధంగా తాను ఎవరినీ విమర్శించనని చెప్పారు. "నేను కంగనను కాపీ కొడుతున్నానని గతంలో ఆమె అవహేళన చేస్తూ వ్యాఖ్యలు చేశారు. ఆమెను అదేవిధంగా అనుకోనివ్వండి. అందులో ఎలాంటి ఇబ్బందీ లేదు. కంగనకు వచ్చినంత పారితోషికం కూడా నాకు రావడం లేదు. కంగన ఎంతో టాలెంట్ కలిగిన నటి. అలాంటి ఆమెను నేను కాపీ కొట్టానని అంటే నేను సంతోషంగా స్వీకరిస్తాను. మనిషి ఎదుగుదల, అతని వ్యక్తిత్వాన్ని మాటలే నిర్ణయిస్తాయి. ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా స్వతహాగా తన కెరీర్‌లో రాణిస్తోన్న ఒక మహిళను ఉద్దేశించి ఆమె మాదిరిగా నేను విమర్శలు చేయను" అని తాప్సీ అన్నారు. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాలనే ఆశపడే వారిని ఉద్దేశించి.. "పరిశ్రమ ఎప్పుడూ ఒకేలా ఉండదు. హార్డ్‌వర్క్ ఉంటే ఏదైనా సాధించేయొచ్చు అనుకుంటే పొరపాటే. ఎన్నో మాటలు పడాల్సి ఉంటుంది. ఇగోలను పక్కన పెట్టేయండి. అలా కానీ పక్షంలో మీరు ఎంతగానో బాధపడతారు. ఎంత శ్రమించినా ఆశించిన విజయం అందుకోని పక్షంలో మరో రంగంలో రాణించేలా ప్లాన్-బి సిద్ధం చేసుకోండి" అని తెలిపారు. నటీనటులను వాళ్ల ప్రదర్శన, టాలెంట్‌ను ఆధారంగా చేసుకుని జడ్జ్ చేయాలి కానీ.. వాళ్ల సోషల్‌మీడియా ఫాలోయింగ్‌ను ఉద్దేశించి కాదన్నారు. వివాహ బంధంలో ఎలాంటి ఇబ్బందులు రాకూడదనే ఉద్దేశంతోనే రిలేషన్‌లోకి అడుగుపెట్టిన వెంటనే పెళ్లి చేసుకోలేదన్నారు. వివాహం తర్వాత తన జీవితం ప్రశాంతంగా ముందుకు సాగుతుందన్నారు. ప్రస్తుతం ఆమె 'వో లడ్కీ హై కహా', 'గాంధారి' చిత్రాల కోసం వర్క్ చేస్తున్నారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463